Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, ఏప్రిల్ 05, 2025 | సంపుటి - 20 | సంచిక 183 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

### రజతోత్సవ సభ ఏర్పాటు.. కార్యక్రమాలపై దిశానిర్దేశం




హైదరాబాద్ : హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రం లోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని..హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని బీఆర్ఎస్ నేతలకు మిగతా 2లో



## తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ

### రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి

**క్షేత్రస్థాయి పరిశీలనతో పాలసీ రూపొందించి**

**మేధావులు, అధికారులు, ఎన్జీవోలతో సమీక్ష**

**కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ సమీక్ష**

**తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు.**

హైదరాబాద్ : క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య స్థాయిలో ఎలాంటి సంస్కరణలు అవసరమన్న అంశంపై చర్చించారు. మిగతా 2లో




## భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

### సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ

### సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ

**హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు.**

హైదరాబాద్ : ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. మిగతా 2లో



## దిగ్గజ నటదర్శకుడు మనోజు కుమార్ కన్నుమూత

**ధేశభక్తిని పెంపొందించే చిత్రాలతో పేరు ప్రఖ్యాతులు**


**నివాళి అర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు**

**సంతాపం తెలిపిన ప్రధాని మోడీ** 2

ముంబై : మరోతరం అంతరించింది. ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో దేశభక్తిని చాటిన దిగ్గజ బాలీవుడ్ నటుడు, డైరెక్టర్ మనోజ్ కుమార్(87) కన్నుమూశారు. ఆరోగ్య సమస్యలు, వయోభారంతో ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఉపకార్, రోటీ కపడా ఔర్ మకాన్, జై హింద్ సినిమాలకు మనోజ్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఆయన ఎక్కువగా దేశభక్తి చిత్రాలను రూపొందించారు.

## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

### చారిత్రాత్మక మలుపు అని పేర్కొన్న మోడీ



2

న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందడంతో ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక ఆవశ్యకత ఉన్న బిల్లు అని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు- అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. తొలుత బుధవారం సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించగా, గురువారం కూడా రాజ్యసభలో 12 గంటల పాటు చర్చించిన తరవాత బిల్లు ఆమోదం పొందింది. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు.

## అమెరికన్ గోల్డ్ కార్డుకు భారీగా స్పందన

**ఇప్పటికే వేయి కార్డులు జారీ అయినట్లు సమాచారం**

**ట్రంప్ విధానాలతో హెచ్-1 వీసాదారుల్లో భయం**

**దేశం విడిచి వచ్చేందుకు వెనుకంజ**




2

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే గోల్డ్ కార్డు ఆఫర్ ప్రకటించిన వెంటనే భారీగా స్పందన వస్తోంది. ఆదాయం పెంచుకునేందుకు ట్రంప్ వేసిన ఎత్తుగడలు ఫలిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పెట్టుబడి

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

### ఈనెల 23న పోలింగ్..25 ఫలితాలు



హైదరాబాద్ :

హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి

## సీఎం రేవంత్‌రెడ్డిని మూగజీవాలు కూడా క్షమించవు

### ప్రజా సంక్షేమం కన్నా.. రియల్ ఎస్టేట్ రంగంపైనే సీఎం దృష్టి :హరీశ్‌రావు



హైదరాబాద్ :

పార్టీ పెట్టి లక్ష్యం సాధించి.. ఆ లక్ష్యంతో అద్భుతమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిపిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ.. బీఆర్ఎస్ జెండా అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నాడు 2001లో సిద్దిపేట కొనాయపల్లి వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం.. సిద్దిపేట ప్రజల ఆశీస్సులు తీసుకోని కేసీఆర్ గులాబీ జెండా ఎగరేశారని గుర్తు చేశారు. సిద్దిపేట వాళ్ళు లేని బహిరంగ సభ లేదు.. ఎక్కడ సభ అయినా.. ఎక్కడ ఎన్నికలు అయిన ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకు సిద్దిపేట నాయకులు పని చేశారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్‌రెడ్డి హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండని ఆగ్రహం వ్యక్తంచేశారు. భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డిని క్షమించవు అన్నారు. 2లో

# తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ

జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతోపాటు-, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరిగేలా ఈ పాలసీ ఉండాలన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడబోదన్నారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ పలు కీలక సూచనలు చేశారు. విద్యా వ్యవస్థలో 1960 నుంచి చోటు-చేసుకున్న మార్పులు ఏవిధంగా నష్టం కలిగించాయో వివరించారు. బోధన ప్రమాణాలు ఏవిధంగా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు- సీనియర్ నేత కె.కేశవరావు కూడా కొన్ని సూచలను చేశారు. వీటన్నింటినీ క్రోడీకరిస్తూ ఆచరణయోగ్యమైన పాలసీని తయారు చేయాలని సీఎం విద్యాశాఖను ఆదేశించారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.


## దిగ్గజ నటదర్శకుడు మనోజు కుమార్ కన్నుమూత

మనోజ్ కుమార్‌కు భరత్ కుమార్‌గాను చిత్ర పరిశ్రమలో పేరుంది. తన విలక్షణ నటన, దర్శకత్వంతో బాలీవుడ్ చరిత్రలో చెరగని ముద్ర వేశారు. మనోజ్‌కుమార్ మృతితో భారతీయ సినిమా ఒక యుగాన్ని కోల్పోయిందని పలువురు సినీ ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేశారు. మనోజ్ కుమార్ పూర్తి పేరు హరికృష్ణ గిరి గోస్వామి. 1937 జులై 24వ తేదీన బ్రిటిష్ ఇండియాలోని ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న అబాటాబాద్‌లో జన్మించారు. 1947లో దేశ విభజన సమయంలో ఆయన కుటుంబం భారతదేశానికి వలస వచ్చింది. 1992లో భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. 2016లో ఆయనకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చింది, ఇది భారతీయ సినిమాకు అత్యున్నత పురస్కారం. మనోజ్ కుమార్ దేశభక్తి చిత్రాల ద్వారా యువతలో జాతీయ భావాన్ని పెంపొందించారు. మనోజ్ కుమార్‌ది చిరస్థాయిగా గుర్తుండిపోయే వ్యక్తిత్వం. 1999లో నటనకు ఆయన వీడ్కోలు పలికారు. మనోజ్ కుమార్ చిత్రాలు ఈనాటి యువతలోనూ ప్రభావాన్ని చూపిస్తున్నాయి . మనోజ్ కుమార్ సినిమాలు సందేశాలు, దేశ ప్రేమ, స్ఫూర్తితో వచ్చాయి. ఈ చిత్రాలు ఎన్నో తరాలను ఆకట్టుకున్నాయి. ఆయన అభిమానులు, సినీ ప్రియులు ముంబైలోని ఆయన నివాసం వద్దకు చేరుకుని చివరి వీడ్కోలు పలుకుతున్నారు. మనోజ్ కుమార్ మృతి చెందారనే వార్త తెలిసిన వెంటనే బాలీవుడ్‌తో పాటు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో స్పందించారు. మనోజ్ కుమార్ మృతి దేశానికి చాలా నష్టమని అన్నారు. ఆయన చిత్రాలు భారతీయ విలువలను, సంస్కృతిని ప్రపంచానికి చాటాయని కొనియాడారు. మనోజ్ కుమార్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. నటుడు అక్షయ్ కుమార్ మనోజ్ కుమార్ తనకు దేశభక్తి చిత్రాల్లో స్ఫూర్తి అని.. ఆయన వారసత్వం ఎప్పటికీ ఉంటుందని అక్షయ్ కుమార్ పేర్కొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.

## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం



కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన.. తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టు-బడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు అని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం అని అభివర్ణించారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సుదీర్ఘ చర్చ తర్వాత బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు, 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహర) బిల్లు'కు.. గురువారం రాజ్యసభ కూడా ఆమోదముద్ర వేసింది. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్-యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది.

## పకడ్బందీగా ఇంటర్మీడియట్ మూల్యాంకనం

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ జవాబుపత్రాల మూల్యాంకనం జరుగుతున్న సంగతి తెలిసిందే. మొత్తం 19 సెంటర్లల్లో ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. అయితే ఎంతో పకడ్బందీగా ఈ సారి ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహిస్తున్న ఇంటర్ బోర్డు మూల్యాంకనం విషయంలోనూ తగు చర్యలు తీసుకుంటుంది. మూల్యాంకనం విషయంలో ఇంటర్‌బోర్డు ముందస్తు పునఃపరిశీలన చేయనుంది. సాధారణంగా ఫలితాలు వచ్చిన తర్వాత మార్కులు రాలేదని, అధ్యాపకులు చేసిన తప్పిదం వల్లే తాము ఫెయిల్ అయ్యామని విద్యార్థులు ఆరోపిస్తుంటారు. ఈ నేపథ్యంలో 35 మార్కులు రాని విద్యార్థులకు సంబంధించి జవాబుపత్రాలను చీఫ్ ఎగ్జామినర్, సబ్జెక్టు నిపుణులతో ర్యాండమ్‌గా పునఃపరిశీలిస్తున్నట్లు బోర్డు వర్గాలు తాజాగా తెలిపాయి. దీంతో విద్యార్థులకు మార్కుల విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా ఉంటుందని చెబుతున్నారు. ఈ మేరకు ఏప్రిల్ 10వ తేదీ నాటికి జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తికానుండగా.. ఎప్పటికప్పుడు విద్యార్థుల జవాబు పత్రాలను అధికారులు పునఃపరిశీలిస్తున్నారు. ఇక ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ చివరి వారంలోగా వెల్లడించేందుకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఐదో తరగతి రెగ్యులర్ ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్ల ఫలితాలు కూడా అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

## భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. “కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం” అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. “హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?” అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు.

## ఉమ్మడి ఎపిలో ఉన్న దుర్భిక్షం

**కెసిఆర్ పాలనలో సాగునీటికి ఢోకా లేదు**

**ధాన్యం కొనుగోళ్లు లేక రైతుల అవస్థలు**

**మీడియా సమావేశంలో జగదీశ్ రెడ్డి విమర్శలు**

నల్లగొండ : రాష్ట్రంలో 2014 కంటే ముందు ఉన్న దుర్భిక్షం మళ్లీ నెలకొన్నదని, కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కేసీఆర్ పాలనలో వ్యవసాయం స్వర్ణ యుగంలా ఉండేదన్నారు. జిల్లాలో ఎక్కడా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. బోనస్ అంశం బోగస్ అయిందన్నారు. బోనస్ ఇవ్వకుండా ప్రభుత్వం మొండి చేయి చూపిందని విమర్శించారు.నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2017 నాటికి నల్లగొండ జిల్లా 40 లక్షల టన్నుల ధాన్యాన్ని అందించినట్లు చెప్పారు. వ్యవసాయం పండుగలా మార్చినట్లు-, అప్పుడు నిత్యం సమీక్షలు పెడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండి అన్నదాతలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సమకూర్చినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ వచ్చిన తర్వాత జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా సమీక్షలు లేవు, ఒరిగింది శూన్యం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలకులు అన్ని రంగాల్లో విఫలమైనట్లు తెలిపారు. రైతులు అన్ని విషయాల్లో మోసపోయినట్లు- చెప్పారు. ఇప్పటివరకు 30 శాతం కూడా రుణమాఫీ జరుగలేదు. రైతు భరోసా లేదు. ధాన్యం కొనుగోళు లేవు. బోనస్ లేదు. మొత్తంమీద రైతులు అప్పుల పాలైనట్లు చెప్పారు. మంత్రులు కమీషన్లు తింటూ దళారులకు అమ్ముడు పోయినట్లు- దుయ్యబట్టారు. జిల్లాలో ధాన్యానికి మద్దతు ధర రావడం లేదని, తమ పాలనలో మిల్లర్ల వద్ద ఉండి పర్యవేక్షణ చేస్తూ మద్దతు ధర అందించినట్లు- వెల్లడించారు. ఇప్పుడు మిల్లర్లు, దళారుల వద్ద కమీషన్లు తింటూ మంత్రులు రైతులను నట్టేట ముంచుతున్నట్లు తెలిపారు. నల్లగొండలో ఓ మంత్రికి సోయి లేదని, ఎప్పుడు మైకంలో ఉంటాడని, రైతులంటే లెక్కలేదని, కమీషన్ల దందాలో నిమగ్నమైనట్లు- తెలిపారు. ఎవ్వరు ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టి భయపెడుతున్నారని, తాము కేసులకు భయపడే వాళ్లం కాదన్నారు. ప్రజా సమస్యలు పట్టించు కోకుండా గాల్లో హెలికాప్టర్లలో తిరుగుతూ ఎంజాయ్ చేస్తున్నట్లు చెప్పారు. అధికారులు కూడా కాంగ్రెస్ కార్యకర్తల్లాగా మాట్లాడుతున్నారని, జిల్లా కలెక్టర్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, అంతేగానీ కాంగ్రెస్ కార్యకర్తలాగా మాట్లాడొద్దని హితవు పలికారు. పోలీసులు కూడా అతి చేయొద్దని, చట్టం ప్రకారం నడుచుకోవాలన్నారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు.

## రైలులో బాలికకు వేధింపులు



హైదరాబాద్ : నగరంలో యువతులపై వేధింపులు ఆగటం లేదు. నగరంలో కొన్ని ప్రదేశాలను చూడటానికి వచ్చిన ఓ మైనరు బాలికను ఓ యువకుడు అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు వేధించి.. ఫోన్‌లో చిత్రీకరించాడు. ఈ సంఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిని పట్టుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఒక్కసారిగా యువకుడు అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాలిక తీవ్ర భయాందోళనకు గురైంది. హైదరాబాద్‌లో ఉన్న ప్రముఖ ప్రదేశాలను చూడటానికి ఒడిస్సా నుంచి ఓ కుటుంబం హైదరాబాద్‌కు బయలుదేరింది. రక్సెల్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలులో బాలిక కుటుంబం హైదరాబాద్‌కు పయనమైంది. ఈ క్రమంలో అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో మైనర్ బాలిక ట్రైన్‌లో వాష్ రూమ్‌కు వెళ్లింది. బాలిక ఒంటరిగా వెళ్లడాన్ని చూసిన ఓ వ్యక్తి ఆమెను ఫాలో అయ్యాడు. బాత్రూమ్‌లోనే బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. అంతటి ఆగకుండా తాను చేస్తున్న ఘోరాన్ని, బాలిక దృశ్యాలను తన మొబైల్‌లో రికార్డు చేశాడు. దుండగుడి వేధింపులతో తీవ్ర భయాందోళనకు గురైన బాలిక అక్కడి నుంచి తప్పించుకుని కుటుంబ సభ్యుల వద్దకు వచ్చి జరిగిన ఘోరాన్ని తెలియజేసింది. దీంతో వెంటనే బాలిక తండ్రి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు హైదరాబాద్ నగరంలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. బాధితురాలిని, నిందితుడిని ఓ రహస్య ప్రదేశంలో ఉంచి పోలీసులు విచారిస్తున్నారు. అలాగే బాలికకు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. వాష్‌రూమ్‌లోకి వెళ్లిన వెంటనే దుండగుడు లైంగిక దాడికి దిగడంతో బాలిక ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైంది. హైదరాబాద్‌లోని ప్రదేశాలను చూసేందుకు వస్తున్న బాలికపై దుండగులు ఇలాంటి దారుణానికి పాల్పడటం సంచలనంగా మారింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై రైల్వే పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అమెరికన్ గోల్డ్ కార్డుకు భారీగా స్పందన

వీసా ఈబీ-5 స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు వెల్లడించాక పలువురు ఆసక్తి చూపుతున్నారు. 5 మిలియన్ డాలర్లు అంటే సుమారు 44 కోట్లు చెల్లించగలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని ఇస్తున్నారు. ట్రంప్ ప్రకటించిన ఈ గోల్డ్ కార్డుకు అమెరికాలో భారీ స్పందన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా గోల్డ్ కార్డుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అధ్యక్షుడు విడుదల చేశారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో చూపించారు. ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లు చెల్లించి ఎవరైనా సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాదు ఈ గోల్డ్ కార్డును తానే మొదట కొనుగోలు చేసినట్లు ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రకటించారు. రెండో కొనుగోలుదారు ఎవరో తనకు తెలియదని చెప్పారు. ఈ గోల్డ్ కార్డు రెండు వారాల్లో అమ్ముడయిపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పౌరసత్వ కార్డుల ద్వారా వేగంగా జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని కొంత వరకు తగ్గించవచ్చన్న అభిప్రాయంలో ట్రంప్ ఉన్నారు. ఈ క్రమంలో ఈబీ-5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ స్థానంలో గోల్డ్ కార్డు ఆఫర్లను ప్రకటించారు. ఈబీ-5 ప్రోగ్రామ్ ద్వారా అమెరికాలో పెట్టు-బడి పెట్టే విదేశీయులకు గ్రీన్ కార్డు ఇస్తారు. గోల్డ్ కార్డులను అమ్మనున్నామని, 5 మిలియన్ల డాలర్లకే ఆ కార్డును ఇవ్వనున్నట్లు- ట్రంప్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించారు. ట్రంప్ ప్రకటనతో ఈ గోల్డ్ కార్డులకు భారీ గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక్కరోజులోనే ఏకంగా 1,000 గోల్డ్ కార్డులు విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీ-వలే వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 5 బిలియన్ డాలర్లు సేకరించినట్లు- తెలిపారు. 'ప్రపంచ వ్యాప్తంగా 37 మిలియన్ల మందికి గోల్డ్ కార్డును కొనుగోలు చేయగల సామర్థం ఉంది. ఒక మిలియన్ మంది వీటిని కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉంది' అని లుట్నిక్ పేర్కొన్నారు. అసలు ఈ గోల్డ్ కార్డు ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు బదులిస్తూ.. అధ్యక్షుడు ట్రంప్‌దే అని బదులిచ్చారు. 'పెట్టుబడిదారు జాన్ పాల్సన్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన ఇది. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే నా బాధ్యత. ఇందుకోసం నా వద్ద ప్రణాళిక ఉంది' అని చెప్పుకొచ్చారు. ఇకపోతే అమెరికా వలస విధానాల్ని మరింత కఠినతరం చేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. స్వదేశానికి వెళ్తే.. తిరిగి అమెరికాకు రానిస్తారా? లేదా? అన్నదానిపై హెచ్1బీ వీసాదారులలో అనుమానాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి ప్రఖ్యాత టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. తమ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేస్తూ.. దేశాన్ని వీడొద్దని సూచించాయి. మళ్లీ అమెరికాకు తిరిగిరావడానికి అనుమతి ఉంటుందో? లేదోననే అనుమానాలు ఉన్నందున.. ఈ హెచ్చరికలు జారీచేస్తున్నట్టు సదరు కంపెనీలు పేర్కొన్నాయి. అమెరికాను వీడొద్దంటూ ఆయా ఐటీ కంపెనీలు తమ సిబ్బందికి ఇప్పటికే సూచించాయి. దీంతో భారత్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్టు పలువురు హెచ్1 బీ వీసాదార్లు చెప్పినట్టు 'వాషింగ్టన్ పోస్ట్' కథనం పేర్కొన్నది. ఒకవేళ చట్టాన్ని మార్చితే, వలసదార్ల పిల్లల పౌరసత్వం అగమ్యగోచరంగా మారేట్టు ఉందని ఒకరు వాపోయారని వార్తా కథనం తెలిపింది. అమెరికా పౌరులు మినహా, మిగతా అందరూ అక్రమ వలసదారులే అన్న భావన అక్కడ నెలకొని ఉందని భారతీయ వలసదారులు చెబుతున్నారు. దీంతో తాము ఎక్కడికి వెళ్లినా అవసరమైన పత్రాలన్నీ వెంట తీసుకెళ్తున్నామని చెప్పారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని మూగజీవాలు కూడా క్షమించవు

రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండన్నారు. ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట నియోజకవర్గం నుండి 20 వేలకు పైన జన సమీకరణ ఉండాలని, పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సిద్దిపేట కీర్తిని మరోసారి చాటి చెప్పాలన్నారు. విద్యార్థి యువత ఆధ్వర్యంలో వెయ్యి మందితో పాదయాత్ర, 100 ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించాలన్నారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి పల్లెలో, పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 నియామకాలుకు లైన్‌క్లీయర్

**జీవో 29 ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ కొట్టివేత**

న్యూఢిల్లీ : గ్రూప్-1 నియామకాలుకు లైన్‌క్లీయర్ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగింది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలన చేయనుంది.

# రేషన్ కార్డుదారులకు కేంద్రం శుభవార్త

### ఇకెవైసి గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు



హైదరాబాద్ : రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ఇకెవైసి ఈ ప్రక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు– ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా చట్టం (కఎ÷ూఆ) కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం..అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు ।–ఔ౯ఈ పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. ।–ఔ౯ఈ పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. ।ఈ పక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజురు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు– ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విదితమే

## జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

### గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..? : కేటీఆర్

హైదరాబాద్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

## బిఆర్ఎస్ నేతలపై మండిపడ్డ కడియం

### ఎమ్మెల్యే పల్లా అక్రమంగా ఆస్తులు సంపాదించారని విమర్శలు

జనగామ : బిఆర్ఎస్ నేతలపై మాజీయమమంత్రి కాంగ్రెస్ నేత వరుస విమర్శలు మొదలు పెట్టారు. ఇప్టపికే కెసిఆర్ కుటుంబంపై విరుచుకుపడ్డ కడియం తాజాగా ఎమ్మెల్యేల పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజయ్యలపై మండిపడ్డారు. జిల్లాలోని చిల్పూర్ మండలం, చిన్న పెండ్యాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజయ్యలు చౌకబారు విమర్శలు మానుకోవాలి. ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. మాటల్లో అహంకారం, బలుపు తగ్గించుకోవాలని ఘాటుగా విమర్శించారు. బీఆర్ఎస్ పాలనపై ధ్వజమెత్తిన కడియం శ్రీహరి, కేసీఆర్ వెంటే తిరిగి బీఆర్ఎస్ పార్టీని భ్రష్టు పట్టించావు. అధికారాన్ని, కేసీఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆస్తులు కూడబెట్టుకున్నావు. అవినీతి, అక్రమాలతో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ వ్యక్తివి నువ్వు. నీకు నా గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా గెలిచావో అందరికీ తెలుసు. నీలాంటి వెధవల వల్లే కేసీఆర్ పరిపాలన పక్కదారి పట్టింది. ప్రజలు కేసీఆర్‌కు గుణపాఠం చెప్పారని కడియం శ్రీహరి ఘాటుగా వ్యాఖ్యానించారు. తాను ఉమ్మడి వరంగల్ జిల్లా , స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధికి చేసిన కృషిని ప్రస్తావిస్తూ, నేను అభివృద్ధి కోసం పని చేశాను. ఎవరికైనా అభివృద్ధిపై చర్చ చేయాలనుకుంటే సిద్ధం అంటూ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలతో జనగామ జిల్లా రాజకీయాలు మరింత వేడెక్కాయి.

## వికసిత్ భారత్‌యూత్‌లో తెలుగు అమ్మాయి ప్రతిభ

### కేంద్ర మంత్రి చేతులమీదుగా అవార్డు ప్రదానం

అమరావతి : వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో తెలుగు యువత ప్రతిభ చాటారు. బెస్ట్ యూత్ పార్లమెంటేరియన్ అవార్డును వి. లాస్యప్రియ సాధించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఉత్తమ సమాధానం ఇచ్చినందుకు ఈ అవార్డు గెలుచుకున్నారు. "వన్ నేషన్ – వన్ ఎలక్షన్" అంశంపై అడిగిన ప్రశ్నకు లాస్యప్రియ సమాధానం ఇచ్చారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎంఏ (పొలిటికల్ సైన్స్)ను లాస్యప్రియ చదువుకుంటున్నారు. యూత్ పార్లమెంట్‌కు ప్రతి రాష్ట్రం నుంచి ముగ్గురిని కేంద్ర యువజన వ్యవహారాల శాఖ ఎంపిక చేసింది. ఏపీ నుంచి లాస్యప్రియతో పాటు జ్యోత్స అర్థాకుల, ఎం. శివాని లహరి ఎంపికయ్యారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు యూత్ పార్లమెంట్ ఈవెంట్ ఢిల్లీలో జరిగింది. కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవియా, రక్షా ఖడ్సే చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.

## హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

### బంగ్లా నేతకు ప్రధాని మోడీ హెచ్చరిక లాంటి సూచన

బ్యాంకాక్ : బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. ఈ మేరకు థాయిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్‌తో భేటీలో నిర్మొహమాటంగా ఈ విషయం చెప్పారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి మహ్మద్ యూనస్, భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. థాయ్‌లాండ్ బ్యాంకాక్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇరువురు నాయకులు సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సానుకూల, నిర్మాణాత్మక సంబంధం అవసరారన్ని ప్రధాని మోడీ యూనస్‌కి తెలియజేశారు. అదే సమయంలో పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటాన్ని నివారించాలని కోరారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ విలేకరుల సమావేశంలో చెప్పారు. భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల గురించి యూనస్ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజుల తర్వాత ప్రధాని మోడీ నుంచి యూనస్‌కి హెచ్చరిక లాంటి సూచన రావడం గమనార్హం. ఇటీవల ఈశాన్య రాష్ట్రాలలోకి మీ ప్రభావాన్ని విస్తరించాలని చైనాను యూనస్ కోరుతున్న వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. యూనస్ తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా, మోడీ–యూనస్ భేటీలో బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ నిబద్ధతను ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. గతేడాది షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయినప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరిగాయి. ఈ దాడుల పట్ల భారత్ తన అభ్యంతరాన్ని బంగ్లాదేశ్‌కి తెలిపింది. దాడులను అడ్డుకోవాలని సూచించింది. ఈ భేటీలో ప్రజాస్వామ్య, స్థిరమైన, శాంతియుత, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారతదేశం మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌తో సానుకూల మరియు నిర్మాణాత్మక సంబంధాన్ని ఏర్పరచుకోవాలనే భారతదేశం ఆకాంక్షను ప్రొఫెసర్ యూనస్ నొక్కిచెప్పారని మిస్రి అన్నారు. సరిహద్దు భద్రతపై ఇద్దరు నేతలు చర్చించారు. అక్రమ చొరబాటు–లను నిరోధించడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రధాని మోడీ చెప్పారు. బంగ్లాదేశ్ లోని హిందువులు సహా మైనారిటీ–ల భద్రతపై ప్రధాని తన ఆందోళన వ్యక్తం చేసినట్లు– మిస్రీ వెల్లడించారు.

## శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

### ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నగర పోలీసులు

### సమన్వయ సమావేశంలో సిపి వెల్లడి

హైదరాబాద్ : నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా పోలీసులు ప్రత్యేక చర్యలతో పాటు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నగరంలో నిర్వహించే శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా 20 వేల మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు–చేస్తున్నామని తెలిపారు. మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ రూట్‌ను పరిశీలించారు. ఈసమన్వయ సమావేశంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, డీసీపీలు, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, జలమండలి, ఆర్‌టీఏ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లుపై జగన్ డబుల్ స్టాండర్డ్

### లోక్‌సభలో వ్యతిరేకత..రాజ్యసభలో ఓటు

### వక్ఫ్ బిల్లుపై అభిప్రాయం చెప్పలేని పిరికినేత

### మండిపడ్డ డటిడిపి నేతలు

అమరావతి : వక్ఫ్ బిల్లుపై జగన్ డబుల్ స్టాండర్డ్ బయటపడిందని, లోక్‌సభలో వ్యతిరేకత..రాజ్యసభలో ఓటు దేనికి సంకేతమో చెప్పాలని టిడిపి డిమాండ్ చేసింది. వక్ఫ్ బిల్లుపై అభిప్రాయం చెప్పలేని పిరికినేత జగన్ అని దుయ్యబట్టింది. పార్లమెంట్ సాక్షిగా ముస్లింలకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి దోకా ఇచ్చారని టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి మాటలు ఒకలా ఉంటే చేతలు మరోలా ఉంటాయన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ డబుల్ స్టాండ్ ప్రదర్శించిందని.. ముస్లిం సమాజంపై వైసీపీ మోసపూరిత విధానం బయటపడిందని విమర్శించారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు నిన్నటి వరకు కబుర్లు చెప్పి నేడు మద్దుతగా వైసీపీ ఎంపీలు ఓటు వేశారన్నారు. ముస్లింలను ఓటు బ్యాంక్‌గా వాడుకునే జగన్ రెడ్డి కనీసం వారి సంక్షేమం కోసం ఈ సవరణ చేయాలని చెప్పే గొంతు రాలేదని ప్రశ్నించారు. 'దేనికి నీకు అంత భయం... ఇంత పిరికివాడివా జగన్ రెడ్డి' అని నిలదీశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ స్టాండ్ ఏంటనేది స్పష్టంగా చెప్పే ధైర్యం కూడా లేదా అంటూ మండిపడ్డారు. లోక్‌సభలో విప్ జారీ చేసి... రాజ్యసభలో ఎందుకు వదిలేశారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లింలపై వైసీపీ చిత్తుశుద్ధి ఏంటో ఇప్పుడు చూపించారన్నారు. వైసీపీ ముస్లిం నాయకులంతా ఆ పార్టీని వీడాలన్నారు. 'వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ స్టాండ్ ఏంటో చెప్పే ధైర్యం లేని వాడు మీకు నాయకుడా... సిగ్గులేదా' అంటూ నాగుల్ మీరా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వక్ఫ్ బిల్లుపై జగన్ ముస్లింలను మోసం చేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు మండిపడ్డారు. వైసీపీకి స్టాండ్ అనేది లేదన్నారు. టీడీపీ ఎప్పుడు ఒకే స్టాండ్ పై ఉందని వెల్లడించారు. వక్ఫ్ బిల్లు వల్ల ముస్లింలకు నష్టం జరగకూడదని టీడీపీ సవరణల సమయంలో చెప్పిందన్నారు. రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు వైసీపీ అనుకూలంగా ఓటు– వేసిందన్నారు. లోక్‌సభలో బిల్లుకు వైసీపీ వ్యతిరేకంగా ఓటు వేసిందని మండిపడ్డారు. జగన్ చేతగాని నాయకుడని విమర్శించారు. జగన్ తల్లిని చెల్లిని కాదు... ముస్లింలను మోసం చేశారంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాగా.. జగన్ డబుల్ స్టాండర్డ్ రాజకీయం మరోసారి బయటపడింది. వక్ఫ్ బిల్లుకు రాజ్యసభలో మద్దతుగా వైసీపీ ఎంపీలు ఓటేశారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు– నిన్నటి వరకు కబుర్లు చెప్పారు. అయితే ఎన్డీఏకు బలమున్న లోక్‌సభలో వ్యతిరేకించిన వైసీపీ... కేంద్రానికి కీలకమైన రాజ్యసభలో అనుకూలంగా ఓటేసింది. జగన్ సూచనలతో రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఎంపీలు ఓటు– వేసినట్లు తెలుస్తోంది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఓటింగ్ తరువాత విప్ జారీతో వైసీపీ డ్రామా చేసింది. దీంతో ఓటింగ్ తరువాత విప్.. లోక్‌సభ చరిత్రలోనే లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జగన్ తీరును జాతీయ మీడియా, బిల్లును వ్యతిరేకిస్తున్న రాజకీయ పార్టీలు ఎండగడుతున్న పరిస్థితి. రాజ్యసభలో మద్దతుపై మైనారిటీ– వర్గంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. జగన్ మోసం చేశాడనే భావనలో ముస్లింలు ఉన్నట్లు సమాచారం. వక్ఫ్ బిల్లు మైనారిటీ–లకు వ్యతిరేకం అంటూ నిన్నటి వరకు వైసీపీ వ్యాఖ్యలు చేసి.. నేడు రాజ్యసభలో సైలెంట్‌గా మద్దతు ఇచ్చేసింది. జగన్ తీరుతో ముస్లిం వర్గాలు షాక్ తిన్న పరిస్థితి. వైసీపీ వెన్నుపోటు– రాజకీయాలపై ముస్లింలు మండిపడుతున్నారు. వ్యతిరేకిస్తున్నట్లు– స్టేట్‌మెంట్‌లు ఇచ్చి వైసీపీ మోసం చేసిందంటూ ముస్లీం వర్గాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నాయి.

## కొనుగోలు కేంద్రాల వద్ద చర్యలు చేపట్టాలని

### అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్ : తెలుగురాష్ట్రాలో నిన్న వర్షం బీభత్సం సృష్టించింది. ఇటు తెలంగాణ, అటు ఏపీలో వడగండ్లతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వడండ్ల వాన దాటికి పలు ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదికను అందించాలని అగ్రికల్చర్ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం రాసులపై కప్పేందుకు కవర్లు లేక.. పలు ప్రాంతాల్లోని కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిచినట్టు తమ దృష్టికి వచ్చిందని మంత్రి అన్నారు. మార్కెట్‌లోకి వచ్చిన ధాన్యాం తడవకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మార్కెట్‌కు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడూ గోడౌన్‌లలోకి తరలించాలని ఆదేశించారు. రానున్న రోజుల్లోనూ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో వర్షాల పట్లా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడూ పరిస్థితులను పరిశీలిస్తూ రైతులకు ఎలాంటి నష్టం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## సిఎం విజయన్‌కు షాక్

### కూతురు అవినీతి కేసుపై విచారణ

తిరువనంతపురం : కేరళలో అధికార పక్షం లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ కు షాక్ తగిలింది. అవినీతి ఆరోపణలపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుమార్తె టి.వీణను విచారించేందుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. పలు అవినతి ఆరోపణల నేపథ్యంలో కేంద్రం విచారణకు అనుమతిని ఇచ్చింది. దీంతో విజయన్‌కు ఇది పెద్ద దెబ్బని అంటున్నారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటిల్ లిమిటెడ్ అక్రమ లావాదేవీల్లో ఆమె ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపణలు వచ్చాయి. దీంతో కంపెనీల చట్టం ఉల్లంఘన కింద అభియోగాలు నమోదయ్యాయి. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ ప్రత్యేక న్యాయస్థానంలో ఛార్జ్‌షీట్ సమర్పించిన నేపథ్యంలో ఆమెపై విచారణకు కేంద్రం తాజాగా అనుమతి ఇచ్చింది. దీంతో ఆమె విచారణను ఎదుర్కోవాల్సి వస్తుంది.

## ఎపి సచివాలయం రెండో బ్లాక్‌లో అగ్నిప్రమాదం

### వెంటనే మంటలను ఆర్పిన సిబ్బంది

అమరావతి : ఏపీ సచివాలయం రెండవ బ్లాక్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రెండో బ్లాక్ లో ఉన్న బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక సమాచారం. విషయం తెలిసిన వెంటనే ఫైర్ సేఫ్టీ సిబ్బందికి ఎస్పీఎఫ్ సిబ్బంది సమాచారం ఇచ్చింది. ఫైర్ సేఫ్టీ సిబ్బంది వెంటనే సచివాలయంలోని రెండో బ్లాక్ వద్దకు చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చింది. ప్రమాదవశాత్తు ఈ సంఘటన జరిగిందా? కుట్ర కోణం ఏమైనా ఉందా? అనే కోణంలో విచారణ జరుగుతోంది. సచివాలయంలోని రెండో బ్లాక్ లోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, టూరిజం మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హోం మంత్రి వంగలపూడి అనితల పేషీలు ఉన్నాయి. తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరగడంతో సిబ్బంది ఎవరు లోపల లేరని సమాచారం.

## అమెరికా నుంచి 682 మంది వెనక్కిరాక

### పార్లమెంటుకు నివేదించిన కేంద్రమంత్రి

న్యూఢిల్లీ : డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 682 మంది భారతీయులు బహిష్కరణకు గురయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంట్‌లో వెల్లడించారు. ట్రంప్ ఇప్పటికే అనేక దేశాలకు చెందిన అక్రమ వలసదారుల కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తమ దేశంలోకి వచ్చిన, నివసిస్తోన్న వారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. అలా జనవరి నుంచి ఇప్పటి వరకుమనదేశానికి చెందిన వారు 682 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. బహిష్కరణకు గురైన వారిలో చాలామంది చట్టవిరుద్ధంగా అమెరికాలోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన వారే కావడం గమనార్హం. వారిని అమెరికా సరిహద్దులోనే అరెస్టు చేసి, వెరిఫికేషన్ తర్వాత భారత్‌కు తిరిగి పంపారు. అయితే దీనివల్ల అక్కడ నుంచి వచ్చే రెమిటెన్స్ పైఎలాంటి ప్రభావం ఉండదని మంత్రి వెల్లడించారు. అక్రమ వలసలకు కారణమవుతోన్న ఏజెంట్లు, మానవ అక్రమ రవాణా సిండికేట్లపై దర్యాప్తులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. డంకీ మార్గాల ద్వారా ఈ వలసలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదకర పరిస్థితుల్లో అంతర్జాతీయ సరిహద్దులు దాటించుకుంటూ చట్టవిరుద్ధంగా ఏజెంట్లు ఓ దేశంలోకి పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## సన్నబియ్యం పథకానికి అనూహ్య స్పందన:ఉత్తమ్

హైదరాబాద్ : సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పేదలను ఆదుకునేలా దీనిని ప్రవేశ పెట్టామని అన్నారు. ఏరాష్ట్రం కూడా ఇలాంటి నినర్ణయం తీసుకోలేదన్నారు. ఈ పథకానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు లబ్ధి పొందనున్నట్లు– తెలిపారు. కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సన్నబియ్యం పంపిణీపై సమీక్షించారు. లబ్ధిదారుల ఇళ్లల్లో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలన్నారు.

# సంపాదకీయం

## ఆన్‌లైన్ జూదాలను అడ్డుకోలేరా !

జూదాలు ప్రాణాలు తీస్తున్నాయి. జూదమొక్కటే కాకుండా మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటివన్నీ యువతను మత్తులో దింపుతున్నాయి. ఆ తరవాత అరాచక శక్తులుగా చేస్తున్నాయి. చివరకు ప్రాణ్యాలు తీస్తున్నాయి. వందలాదిమంది యువత ఆన్‌లైన్ గేమ్‌లకు బలవుతున్నారు. అయినా కఠిన చర్యలు కానరావడం లేదు. విచ్చలవిడి స్వేచ్ఛ కూడా భయంలేకుండా చేస్తోంది. చట్టాలను గౌరవించడం లేదు. హత్యలు,ఆత్మహత్యలు సర్వసాధారణం అయ్యాయి. వీటిని అరికట్టేందుకు నిరంకుశ విధానాలు అవసరం. ప్రధానంగా బెట్టింగ్ యాప్‌లతో డబ్బుతో పాటు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అరికట్టాల్సిన పాలకులు చోద్యం చూస్తున్నారు. ముందుగా ఇంటర్‌నెట్ నుంచి ఇలాంటి యాప్‌లను నిషేధించే విషయంలో చర్యలు లేవు. యాప్లు, మద్యం, గుట్కా ప్రకటనలు నేటికీ వస్తున్నాయి. ప్రముఖ నటులు నటించిన ప్రకటనలు టీవీల్లో కోకొల్లలు. వీటిని తక్షణమే నిషేధించాలి. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ యాప్‌లను పోర్న్ వీడియోలను నిలిపివేయాలి. గల్ఫ్, చైనా, కొరియా లాంటి దేశాల్లో ఇలాంటి వీడియాలో అస్సలు కనిపించవు. వాటిపై సంపూర్ణ నిషేధం ఉంది. మనం మాత్రం యదేచ్ఛగా ప్రోత్సహిస్తున్నాం. ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు...ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన దేశంలో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. వీటి బారిన పడి యువత ప్రాణాలు తీసుకుంటున్నారు. డబ్బులు వస్తున్నాయి కదాని టీవీ ఛానళ్లు యధేచ్ఛగా ప్రసారం చేస్తున్నాయి. క్రికెట్ బెట్టింగ్ యాప్ మాయలో పడి ఇటీవల ఓ యువకుడు ఇంట్లో ఉన్నదంతా ఊడ్చేశాడు. అలాగే దానిని మానుకోలేక పోతున్నానని చెబుతూ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దేశంలో ఇలాంటి ఆత్మహత్యలు నిత్యకృత్యంగా మారాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వటంల్గ÷జ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ బెట్టింగ్ యాప్‌ల ను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం. ఇలాంటివన్నీ తక్షణం నిషేధిస్తే తప్ప యువతను రక్షించుకోలేం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు....కోడి పందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. దీంతో కోట్లాది రూపాయలు ఏటా చేతులు మారుతున్నాయి. కొందరను బికారులై రోడ్డున పడుతున్నారు. పేకాట స్థావరాలకు లెక్కేలేదు. చాటుమాటుగా నేటికీ పేకాటను ఆడేస్తున్నారు.యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు వేలల్లో ఉంటున్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. ఎన్నో కుటుంబాలు అనాధలయ్యాయి. పిల్లలను పోగొట్టుకున్న తల్లిదండ్రులు బాధలు వర్ణనాతీతం. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు చూస్తున్నాం.. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు తోణం స్పందించాలి. సమాజానికి చేటు చేస్తున్న ఇటువంటి యాప్‌ల ద్వారా డబ్బు సంపాదించాలన్న యావ నుంచి వారు బయటపడాలి. బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబాయ్ లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆయా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు-కేంద్రం ప్రకటించింది. దీనిపై దండిగా ఆదాయం రావడంతో నిషేధంపై ప్రభుత్వం పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. ప్రజలు ఊమయినా ఫరవాలేదు... మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సులభంగా ఆదాయం రావాలన్న మోజులో యువత ఉన్నట్లుగానే, ప్రభుత్వాలకు కూడా జిఎస్టీ ద్వారా ఆదాయం పెరిగితే చాలన్న విధంగా ఉంది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందంటే దేనినైనా ప్రమోట్ చేస్తామన్న రీతిలో ప్రభుత్వం తీరు ఉంది. వ్యభిచారంపై వందశాతం జిఎస్టీ వస్తుందంటే..అనుమతిస్తారా అన్నది ఆలోచించాలి. కేంద్రం తక్షణం ఇలాంటి దుర్మార్గపు యాప్‌లను నిషేధించాలి. వీటిపై తక్షణం నియంత్రణ విధించాలి. ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే ఉపేక్షించడం సరికాదు. సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతో యువత మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు నిషేధించకుండా ప్రోత్సహించడం దారుణం కాక మరోటి కాదు. ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి ఇలాంటి విషయాల్లో దూకుడుగా వ్యవహరించాలి. దేశాన్ని నిర్వీర్యం చేసే యాప్‌లను, ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలి. యువత పెడదారి పడుతున్న వేళ కఠిన నిర్ణయాలకు పూనుకోవాలి.

# వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయిస్తాం



### కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ వెల్లడి

న్యూఢిల్లీ : కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును ముందునుంచీ కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. ఇది రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించింది. ఈ క్రమంలో పార్లమెంటులో బిల్లుకు ఆమోదం లభించిన క్రమంలో తాజాగా దీనిపై కాంగ్రెస్ పార్టీ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ బిల్లును తాము సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఇండియా కూటమి అతిత్వరలో వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీం కోర్టులో సవాల్ చేయనుంది. భారత రాజ్యాంగంలోని సూత్రాలు, నిబంధనలపై దాడి చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని మేం ప్రతిఘటిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా సీఏఏ, ఆర్టీఐ, ఎన్నికల నియమాలపై గతంలో అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసిన విషయాన్ని రమేశ్ గుర్తుచేశారు. ప్రస్తుతం అవి విచారణలో ఉన్నాయని తెలిపారు. ఈ బిల్లును అటు సోనియా, రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది మైనార్టీలకు ముఖ్యంగా ముస్లింలకు వ్యతిరేకమైనది వాదించారు. వక్ఫ్ సవరణ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. గురువారం ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. అర్ధరాత్రి దాటే వరకూ దీనిపై విస్తృత చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది.

## మృత్యువుతో పోరాటంలో ఓడిన నాగాంజలి

### 12 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స
### చివరకు తుదిశ్వాస విడిచిన ఫార్మా విద్యార్థి

రాజమండ్రి : గత 12 రోజులుగా మృత్యువుతో పోరాడిన ఫార్మాసిస్ట్ నాగాంజలి ఓడిపోయింది. కిమ్స్ బొల్లినేని ఆసుపత్రిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన పార్మసిస్ట్ నాగాంజలి మృతి చెందింది. 12 రోజులుగా చావుబతుకుల మధ్య పోరాడుతూ వెంటిలేటర్ పైనే ఉన్న ఫార్మాసిస్ట్.. శుక్రవారం తుదిశ్వాస విడిచింది. నాగాంజలి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కిమ్స్ బొల్లినేని ఆసుపత్రిలో ఏజీఎంగా పనిచేస్తున్న దీపక్ లైంగిక వేధింపుల వల్ల పార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నిందితుడు దీపక్‌ను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడ్ని కఠినంగా శిక్షించాలంటూ అన్ని రాజకీయ పార్టీల నేతలను బాధితురాలి తల్లిదండ్రులు అనంతలక్ష్మి, దుర్గారావులు మొర్రపెట్టు-కున్నారు. కాగా.. గత నెల 23న తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం కిమ్స్ బొల్లినేని ఆసుపత్రిలో ఇంటర్న్‌షిప్ చేస్తున్న వికాస్ ఫార్మసీ కళాశాల పార్మ్ డి ఫైనలియర్ విద్యార్థిని నాగాంజలి (23) ఆత్మహత్యాయత్నం తీవ్ర సంచలనం రేపింది. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మం డలం రౌతుగూడెం గ్రామానికి చెందిన నాగాంజలి రాజమహేంద్ర వరం సమీపంలోని మధురపూడి వద్ద వికాస్ ఫార్మసీ కళాశాలలో ఫార్మ్ డి పైనలియర్ చదువుతోంది. అయితే గత నెలలో నాగాంజలి ఆస్పత్రిలోనే ఎనస్థీషియా అత్యధిక డోస్ ఇంజక్షన్ తీసుకుంది. దీంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. వెంటనే గమనించిన సహచరులు ఐసీయూలోకి తరలించి చికిత్స అందజేశారు. ఈ క్రమంలో నాగాంజలి డైరీలో రాసుకున్న సూసైడ్ లెటర్ బయటకు రావడంతో తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థినిలు రాజమహేంద్రవరంలో ఆందోళనకు దిగారు. ఆసుపత్రిలో మెడికల్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న దీపక్ వేధింపుల వల్లే నాగాంజలి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితురాలు సూసైడ్ నోట్‌లో రాసింది. అంతే కాకుండా సూసైడ్ నోట్‌లో దీపక్ వల్ల తాను అనుభవించిన బాధలను వివరించింది. ఓ ఫంక్షన్‌కు రెడ్ శారీ కట్టు-కుని వెళ్లడంతో వాడి కళ్లలో పడ్డానని.. తనను మోసం చేశాడని, తనకు మరణం తప్ప వేరే దారి లేదని, తన గురించి బెంగపెట్టు-కోవద్దని, తాను మరణించాక అవయవాలు దానం చేయాలి అంటూ ఫార్మాసిస్ట్ సూసైడ్ నోట్ రాసిమరీ ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే 12 రోజుల పాటు- మృత్యువుతో పోరాడిన నాగాంజలి చివరకు ప్రాణాలను విడిచింది. నాగాంజలి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## పాలనను నిలదీస్తే జైలుకు పంపుతారా..?

### సోషల్‌మీడియాపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు : హరీశ్‌రావు

హైదరాబాద్ : సీఎం రేవంత్ పాలనను నిలదీసే వారిపై అక్రమ కేసులు పెడుతూ జైలుకు పంపిస్తున్నారని.. ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్‌మీడియాపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. హెచ్‌సీయూ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్‌పై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు నేడు నల్లగొండ జిల్లా, మర్తినేని గూడెం మాజీ సర్పంచ్ బండమీది రామును అక్రమంగా పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఇలా ఎంతమందిపై కేసులు పెట్టుకుంటూ వెళ్తారు రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెడతారా? ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ఇదేం ఇందిరమ్మ రాజ్యం? అని హరీశ్‌రావు నిలదీశారు. అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మీ బెదిరింపులకు భయపడేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నాం. రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, దివ్యాంగులకు.. ఇలా అన్ని వర్గాల ప్రజలకు మీరు ఇచ్చిన హామీలను అమలు చేయించేదాకా బిఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదు. ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలదీస్తాం. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ఇప్పటికైనా కక్షసాధింపు పనులు మానుకుని పాలనపై దృష్టిపెట్టాలని హితవుపలికారు.

## తిరుమలలో పెరిగిన రద్దీ

### వైభవంగా గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు


తిరుపతి : తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం తరలివచ్చారు. దీంతో వైకుంఠ కాంప్లెక్స్ లోని 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. ఈ క్రమంలో టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం 12 గంటల సమయం పడుతుంది. ఇక, గురువారం శ్రీవారిని 58,864 మంది భక్తులు దర్శించుకున్నారు. 25,784 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. హుండీ ఆదాయం రూ.4.51 కోట్లుగా ఉందని టిటిడి అధికారులు వెల్లడించారు. ఇదిలావుంటే తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గురువారం రాత్రి స్వామివారు అశ్వ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. రాత్రి 8 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వస్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వ వాహనాధిరూఢుడై భక్తులకు దర్శనమిచ్చి తద్వారా తన కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండమని నామ సంకీర్తనాద్యుపాయాలను ఆశ్రయించి తరించమని ప్రబోధిస్తున్నాడు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండ్ ముని శంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జింకలపై కుక్కల దాడులు

హైదరాబాద్ : హెచ్‌సీయూ భూముల్లో చెట్లను తొలగించడంతో అందులోని వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుంది. వందలాది జింకలు, వేలాది నెమళ్లకు ఆవాసాలు లేకుండాపోయాయి. దీంతో జింకలు, నెమళ్లపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతున్నాయి. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

## ఆనంద నిలయం.. ఆదిశక్తి ఆలయం

భారతదేశంలో అష్టాదశ శక్తి పీఠాల అమ్మవార్లు ఒకే దగ్గర కొలువైన క్షేత్రం ఆనందాశ్రమం. సిద్ధిపేట జిల్లా కొండపాక సమీపంలో ఉన్న ఈ ఆనంద నిలయంలో ఎందరో వృద్ధులు విశేష జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. అలాంటి ప్రాంగణం ఇప్పుడు ఆధ్యాత్మిక క్షేత్రమై అలరారుతున్నది. దేశంలోని వివిధ రాష్ట్రాలలో భక్తుల కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్న అమ్మవార్లు ఇక్కడ కొలువుదీరారు. హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారిలో కొండపాకలో ఉన్న ఈ సువిశాలమైన ప్రాంగణం ఇప్పుడు ఓ ఆధ్యాత్మిక కేంద్రం. శక్తిపీఠాలు పద్దెనిమిది. వీటిలో పదిహేడు మనదేశంలో ఉండగా శాంకరీదేవి శ్రీలంకలోని ట్రింకోమలిలో ఉంది. కామాక్షి (కంచి), శృంఖల (కోల్‌కతా), చాముండేశ్వరి (మైసూరు), జోగులాంబ (అలంపూర్), భ్రమరాంబ (శ్రీశైలం), మహాలక్ష్మి (కొల్హాపూర్), ఏకవీర (మాహుర్), మహాకాళి (ఉజ్జయిని), పురుహూతిక (పిఠాపురం), గిరిజ (జాజ్‌పూర్), మాణిక్యాంబ (ద్రాక్షారామం), కామరూపిక (కామాఖ్య), మాధవేశ్వరి (ప్రయాగ), వైష్ణవీదేవి (జమ్మూ), మంగళగౌరి (గయ), విశాలాక్షి (కాశి), సరస్వతీ దేవి (శ్రీనగర్) రూపాలను ఆనంద నిలయంలో దర్శించుకోవచ్చు. ఇదే ప్రాంగణంలో లక్ష్మీగణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శివపార్వతులతో కూడిన 22 దేవాలయాలను నిర్మించడం విశేషం. ఆధ్యాత్మిక శోభ సామాజిక సేవ... కరీంనగర్‌కు వెళ్లే రాజీవ్ రహదారికి ఆనుకుని కొండపాక గ్రామ శివారులో ఆనంద నిలయం ఆవరణలో ఈ క్షేత్రం ఉంది. శక్తిపీఠాల ఆలయానికి కుడిపైపున శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం కొలువైంది. అమ్మవారి మందిరానికి ఎదురుగా అరుదైన గోవులతో ఓ గోశాలనూ నిర్వహిస్తున్నారు. ఇది పిరమిడ్ ఆకృతిలో ఉండటం విశేషం. మరోపక్క ఆనంద్ నిషాంత్ బాలసదన్ చారిటబుల్ ట్రస్టు, ఆనంద నిలయం వృద్ధాశ్రమం ఉండటంతో ఆ ప్రాంతం భక్తులు, సామాజిక సేవకుల సందర్శనలతో సందడిగా ఉంటుంది. గోశాల ప్రాంగణంలో శ్రీరాధాకృష్ణసమేత గోమాత మందిరం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. సమీపంలోనే సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల దవాఖాన నిర్మాణం జరుగుతున్నది.



ఆధ్యాత్మికం

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ఏప్రిల్ 04 ( ది క్రైమ్ న్యూస్ ):** ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని మండలం దుబ్బ పల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 173లో ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడం జరిగిందని, ఏప్రిల్ 3న ఆవునూరు భాను చందర్ ప్రభుత్వ భూమిలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో 4ఎకరాల స్థలంలో చెట్లను కొట్టివేసి చదును చేసి పొలం గట్టు వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మంథని మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ ఫిర్యాదు పై పోలీసులు సంబంధిత భాను చందర్ పై బిఎన్ఎస్ సెక్షన్ 324(4), 329(3) సెక్షన్ 3 ఆఫ్ పిడిపిపి యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగిందని, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి చేయాలని చూస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

## శ్రీరామనవమి శోభాయాత్ర ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**కూకట్ పల్లి ఏప్రిల్ 04 (ది క్రైమ్ న్యూస్):** శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించనున్న శోభాయాత్రను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని శ్రీరామ భక్త హనుమాన్ హిందూ రాష్ట్ర సమితి అధ్యక్షులు పెండ్యాల నాగరాజు వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఆల్విన్ కాలనీ ఫేస్-1 లోని హనుమాన్ ఆలయంలో కార్యవర్గ సభ్యులతో కలిసి శోభాయాత్రకు సంబంధించిన ఆహ్వాన పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివారం సాయంత్రం 4 గంటలకు అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. వివిధ కాలనీలకు చెందిన హిందూ నేతలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రాము, వెంకటస్వామి రెడ్డి, అభిషేక్, నవీన్, సతీష్ లతో పాటు నేతలు, స్థానికులు శివకుమార్, రామకృష్ణ, ప్రకాష్, నరసింహారెడ్డి, రాయల్, అత్తరి రమేష్, సోమయ్య, కుమారచారి, వెంకటేశ్వర్ గౌడ్, వెంకటస్వామి, నాగరాజు, జయరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి బాధితులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ



**జమ్మికుంట ఏప్రిల్ 4 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా క్షయ నియంత్రణ సంస్థ, జమ్మికుంట టిబి యూనిట్ ఆధ్వర్యంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో టిబి మందులు వాడుతున్న వారికి ఈరోజు జమ్మికుంట పట్టణంలోని ఆరోగ్య ఉపకేంద్రం 1 లో నిక్షయ్ పోషణ యోజన పథకం లో భాగంగా వారికి ఈనెల న్యూట్రిషన్ కిట్ నిత్యవసర సరుకులు డాక్టర్ మొలుగు చందన అందజేయడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ చందన మాట్లాడుతూ వారికి పోషకాహారం నిమిత్తం నెలకు రూ 1000 అందించడం జరుగుతుందని అలాగే వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి టిబి మందులు పూర్తిగా 6 నెలల కోర్సు వాడితే టిబి వ్యాది పూర్తిగా నయం అవుతుందని టిబి వ్యాధి పట్ల ఎవరు అజాగ్రత్తగా ఉండరాదని అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం అందించే ఉచిత మందులతో పాటు నెలకు రూ 1000, న్యూట్రిషన్ కిట్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మొలుగు చందన,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ రత్న కుమారి, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి, ఆరోగ్యశాఖ సిబ్బంది సరళ, మంజుల, సాజిదా,రజిత, రాదా, నరేందర్ ఎన్జీవో తిరుపతి మరియు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## నలంద పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూర్ పట్టణంలో శ్రీ నలంద పాఠశాలలో ఘనంగా 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థులకు ఒక మరుపురాని జ్ఞాపకంగా ఉంటుందని అదేవిధంగా వాళ్లు ఇప్పటివరకు ప్రైమరీ విద్యను అభ్యసించి ఉన్నత తరగతికి వెళ్లడం జరుగుతుంది. కాబట్టి పిల్లలకు ఈ గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది సహజంగా డిగ్రీ పట్టా పొందిన వారికి ఏర్పాటు చేస్తారు కానీ శ్రీ నలంద పాఠశాలలో విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ అనేది యూకేజీ నుంచి ఒకటవ తరగతి వెళ్లే విద్యార్థులకు అదేవిధంగా ఐదవ తరగతి నుండి ఆరవ తరగతి వెళ్లే విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఒక మరుపురాని అనుభవంగా ఉండాలని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడిసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్. యాకన్న, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆసిఫాబాద్ డీఎం కె.వి.రాజశేఖర్




**బెల్లంపల్లి ఏప్రిల్ 4.( ది క్రైమ్ న్యూస్):** బెల్లంపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో ధనంనేని రవీందర్ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆసిఫాబాద్ డీ ఏం కె.వి. రాజశేఖర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి ఎంతో మంది ప్రయాణికులు ప్రయాణిస్తూ ఉంటారని వారి దాహార్తిని తీర్చడానికి ముందుకు వచ్చిన వారి మనువల్లు ధనం నేని శ్రీధర్, సాయి కిరణ్ లని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ టీ సి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడగింపు

- ఆఫ్ లైన్‌లో ఎంపిడిఓ లేదా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి
- రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులను ఆఫ్ లైన్‌లో సంబంధిత మండల పరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని, ఈ కార్యాలయాల్లో ప్రజాపాలన కౌంటర్ నందు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందన్నారు. చిన్న నీటిపారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100% సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 చదువు సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి 1,50,000 రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.రాజీవ్ యువ వికాస పథకానికి అభ్యర్థుల వయసు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటు దారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లెదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సైతం సర్టిఫికెట్లు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, తో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో లేదా ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేయాలన్నారులబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు దారి చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణిత గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ట్విన్స్ డెలివరి ఆపరేషన్ వంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల మాతా శిశు సంరక్షణ కేంద్రం(ఎం సి హెచ్) లో వరుసగా అరుదైన శస్త్ర చికిత్సలు కొనసాగుతున్నాయని, రెండు రోజుల క్రితం క్రిటికల్ కేర్ ఆపరేషన్ చేయగా, తాజాగా గురువారం రాత్రి మరో ట్విన్స్ డెలివరీ ఆపరేషన్ ను వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు.పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన అరికిళ్ల మేఘన గర్భిణిగా ఎం సి హెచ్ లో ఆరోగ్య పరీక్షలు పూర్తి చేసుకుని మొదటి కాన్పు కోసం బుధవారం పెద్దపల్లి ఎంసిహెచ్ లో చేరిందని, గర్భంలో ట్విన్స్ ఉండటంతో వైద్యులు పాపల ఊపిరితిత్తుల పరిణతి కోసం చికిత్సను అందించారు. గురువారం సాయంత్రం నుంచి మేఘనకు పెయిన్స్ రావడంతో అప్రమత్తమైన వైద్య బృందం ఆమె డెలివరీ కోసం ఏర్పాట్లు చేశారు. గర్భంలో ట్విన్స్ ఉండటంతో రక్తస్రావం ఎక్కువ జరిగే అవకాశం ఉండటంతో ప్రత్యేక జాగ్రత్తలతో ఆమెకు ప్రసవం చేశారు. దీంతో మేఘనకు సుఖ ప్రసవం జరిగి ఒక మగ పాప ,ఆడ పాపకు జన్మనిచ్చింది. చిన్నారులకు పిల్లల డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించి తల్లి ఒడిలోకి చేర్చారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రిటికల్ కేర్ వైద్య సేవలు అందించిన వైద్యులు డా. ప్రియాంక, డా. కృష్ణవేణి, డా. సంధ్య లను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డి సి హెచ్ ఎస్ కొండ శ్రీధర్ లు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ప్రజలు హై రిస్క్ క్రిటికల్ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని డిసిహెచ్ఎస్ శ్రీధర్ కోరారు. జిల్లా ఆసుపత్రిలో, ఎం సి హెచ్ లో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రతి గర్భిణీకి 2డి ఈకో తో పాటుగా ప్రతి ఆర్గాన్ ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

# గాయత్రి బ్యాంక్ సేవలు అభినందనీయం..

- జమ్మికుంట సిఐ వరగంటి రవి



**జమ్మికుంట ఏప్రిల్ 4 (ది క్రైమ్ న్యూస్):** గాయత్రి బ్యాంకు జమ్మికుంట శాఖ బ్యాంకు యొక్క ఖాతాదారులైన తనుగుల గ్రామానికి చెందిన పైడిపెల్లి సురేష్ ప్రమాదవశాత్తు మరణించగా, మృతుడికి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా నామిని పైడిపెల్లి సమ్మయ్య (తండ్రి) కు 1 లక్ష రూపాయల చెక్కును జమ్మికుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ వరంగంటి రవి గారి చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వరంగంటి రవి గారు మాట్లాడుతూ మద్యతరగతి వ్యాపార, ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంకు వారు ఋణాలను ఇస్తున్నారని, నామమాత్రపు చార్జీలతో లక్ష రూపాయల ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యతని నిర్వర్తించగలుగుతున్నారని అన్నారు. వినియోగదారులకు 24 గంటలు ఏటీఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నామని అన్నారు. అనంతరం బ్రాంచి మేనేజర్ ఒడ్డుల మహేందర్ గారు మాట్లాడుతూ మైక్రో ఎటిఎం, ఏఈపిఎస్ సేవల ద్వారా వినియోగ దారులకు చెల్లింపులు చేయడం జరుగుతుంది. వినియోగదారులకు ఈ కేవైసీ ద్వారా ఖాతాలను ఓపెన్ చేయడం జరుగుతుంది. కేవలం 0.88% సాలుసరి వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ? 5,500/- తో ఋణాలను అందిస్తున్నారని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని తెలియజేశారు మరియు బ్యాంకు యొక్క (కస్టమర్ సర్వీస్ పాయింట్) బ్యాంకింగ్ కరస్పాండెంట్ను నియమించి వినియోగ దారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకువచ్చారని తెలియజేశారు. మరియు సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో మరియు జిరాక్సును బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని, అలాగే కిసాన్ వికాస్ పత్రాలు మరియు పోస్టుఆఫిస్ డిపాజిట్లపై కూడ కేవలం 0.83 పైసలకే అనగా 10% రేటుకి ఋణసౌకర్యం అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.

# సెంటెన్స్ ప్రైమరీలో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

## క్షణం పాటు చెమ్మగిల్లిన హవిలా మేడం స్పీచ్



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** బి హెచ్ ఈ ఎల్ సెంటెన్స్ ప్రైమరీ స్కూలు కేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే . చిట్టి పొట్టి చిన్నారి గ్రాడ్యుయేషన్ దుస్తుల్లో చూసి ఇటు ఉపాధ్యాయులు అటు విద్యార్థుల తల్లిదండ్రులు మురిసిపోయారు జుబ్బాని చేత పట్టి అడుగులో అడుగు వేసుకుంటూ నడుస్తున్న చిన్నారులను చూసి అక్కడ ఉన్న ప్రతి ఒకరు నవ్వుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇది నాకు పిల్లలతో చివరి సెలబ్రేషన్ బాగా గుర్తుండి పోతుందని అని నేను ఒక వారంలో రిటైర్ అవుతున్నారని తెలిపారు, ప్రిన్సిపల్ హవీలా మాట్లాడుతూ ఈ స్కూల్ తో నాకు చాలా గట్టి బంధమే ఏర్పడిందని చెబుతూ పిల్లలకు పాఠాలు నేర్పిడమే కాదు నేను వారి దగ్గర నుంచి చాలానే నేర్చుకున్నాను స్కూల్ తో నాకున్న అనుబంధాన్ని ఎన్నటికీ మరువలేను అంటూ కంటనీరు ఆపుకుని విద్యార్థులను తోటి ఉపాధ్యాయులు మళ్లీ కలువను అనే ఆలోచన నన్ను చాలా దుఃఖిస్తుంది అన్నారు. స్కూల్ ఫాదర్ అమ్రోస్ బీక్ మాట్లాడుతూ ప్రిన్సిపల్ హవిలా మేడం స్కూల్ కి చేసిన సేవను ఎప్పటికీ మరువలేము విద్యార్థులకు మీరంటే చాలా గౌరవమని మీరు తోటి ఉపాధ్యాయులతో ఒక ప్రిన్సిపల్ గా కాకుండా అందరితో స్నేహభావంగా మెలిగే వారిని అలాగే మీరు రిటైర్ అవడం మాకు బాధాకరం మళ్లీ మా విద్యార్థులకు మీలాంటి ప్రిన్సిపల్ రాలేరని అన్నారు, రిటైర్మెంట్ తర్వాత మీ విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా కుటుంబ సభ్యులతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ ఆమ్రోస్ బీక్ మాజీ ప్రిన్సిపల్ ప్రమీల డేవిడ్ హై స్కూల్ ప్రిన్సిపల్ సుధారాణి లూసీ మేడం స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పేదలకు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందేలా చర్యలు

◆ ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం సరఫరా ◆ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**పెద్దపల్లి ఏప్రిల్ 4 ( ది క్రైమ్ న్యూస్ ):** పేదలకు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందేలా చర్యలు చేపట్టామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండలంలోని కటికెనపల్లి, మేడారం గ్రామాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పర్యటించి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం ప్రజలంతా మంచి భోజనం చేయాలనే సంకల్పంతో సన్న బియ్యం సరఫరా ప్రారంభించడం జరిగిందని, ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మేడారం గ్రామంలో అవసరమైన రోడ్డు, డ్రైయిన్ వంటి మౌలిక వస్తువులు కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందే విధంగా తాను స్వయంగా బాధ్యత తీసుకుంటున్నానని ప్రభుత్వ విప్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలంలో 2 వేల 300 మంది రైతులకు వానాకాలంలో 7 కోట్ల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని, ప్రస్తుత యాసంగి సీజన్ లోను అదే విధంగా ఎటువంటి కోతలు లేకుండా బోనస్ చెల్లించి సన్న వడ్లు కొనుగోలు చేస్తామని అన్నారు. ధర్మారం మండలంలో 36 వేల సిలిండర్ లను 500 రూపాయలకే రూ.7 కోట్ల సబ్సిడీ భరించి సరఫరా చేసామని అన్నారు. నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎక్కడ క్వాంటిటీ లో తేడా రాకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లను ఆదేశించారు. ప్రజల కూడా ప్రభుత్వ అందిస్తున్న సందర్భంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ వకీల్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను అయిదు శాతం రాయితీతో చెల్లించే సదావకాశం

• గడువు ఏప్రిల్ 30 వరకు



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను ఐదు శాతం రాయితీతో ఏప్రిల్ 30 వరకు చెల్లించడానికి ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకునేలా ఇంటింటికి అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు . ఈ మేరకు శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో రెవెన్యూ విభాగం సిబ్బంది , వార్డు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది కంటే మెరుగ్గా పన్నులు వసూలు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తి తో పని చేసి ఐదు శాతం రాయితీ కి విస్తృత ప్రచారం కల్పిస్తూ ఏప్రిల్ నెల లోనే వంద శాతం పన్ను వసూలయ్యేలా పని చేయాలని అన్నారు. మెప్మా ఆర్ పి లు కూడా సమన్వయంతో పని చేసి వార్డు అధికారులకు పన్ను వసూళ్లలో సహకరించాలని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ రెవెన్యూ పెంచడానికి సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఈ సంధర్భంగా అత్యధిక శాతం పన్ను వసూలు చేసి ఉత్తమ ప్రతిభ కనబర్చిన వార్డు అధికారులను , సహాయక సిబ్బందిని అభినందిస్తూ ప్రశంశా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , రెవెన్యూ అధికారి ఆంజనేయులు , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచానికి రూపాయిని పరిచయం చేసిన ప్రాంతానికి రూపాయి కేటాయించని గత ప్రభుత్వం

• రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చేర్మెన్ డా. రియాజ్..

**ఎండపల్లి, ఏప్రిల్04(ది క్రైమ్ న్యూస్):** శతవాహనుల తొలి రాజధానిగా పేరొందిన కోటిలింగల సౌత్ ఇండియాకి రూపాయిని పరిచయం చేసిన ప్రాంతానికి గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడ కేటాయించలేదని రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చేర్మెన్ డా. రియాజ్ అన్నారు. శుక్రవారం రోజున జగిత్యాల ఎండ పల్లి మండల ఎమ్మార్వో కార్యాలయం నుండి రాజారాంపల్లి వరకు లోక్ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పేరును అవమాన పరిచే విధంగా మాట్లాడినందుకు నిరసన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత బిఆరెస్ ప్రభుత్వం తెలంగాణ చరిత్రను విస్మరించిందని,ఈనాడు కూడ అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ సహకారంతో వెల్గటూర్ ప్రాంతంలో మ్యూజియంతో పాటు గొప్ప లబ్రేరిని త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. అంబేద్కర్ ని అవమాన పరిస్తే భారత దేశాన్ని అవమాన పరిచినట్లేనని బిజెపి నాయకులు మాటలు కోటలు దాటుతాయి కానీ అడుగులు తాంగేళ్లు దాటవని అన్నారు. శతవాహన తొలి రాజధానిగా ఉన్న కోటిలింగాల ఎక్కడైతే బేసిలిందో తెలంగాణ నాగరికత మూలాలు ఇక్కడి నుండే ప్రారంభం కావడం జరిగిందని అన్నారు. ఈ నాగరికత సౌత్ ఇండియా అంత విస్తరించింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలిరాజధాన్ని పేరున కోటిలింగలని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు



శైలందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చేర్మెన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి, ఎండి అభి, సోమిశెట్టి రమేష్, సంఘ రమేష్, గెల్లు శ్రీనివాస్, గాజుల విజయ్, రంగు తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఏటిసి సెంటర్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి

- ఐటిఐ ప్రాంగణంలో ఏటీసీ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణం, పరికరాల అమరిక పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఐటీఐ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఐటిఐ వైస్ ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం పోయవద్దు..

- హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్ రైతులకు విజ్ఞప్తి..



**హుజరాబాద్ ఏప్రిల్ 4 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ మండలంలో వరి కోతలు మొదలయ్యాయని, రైతులెవ్వరు రోడ్లపై వరి ధాన్యాన్ని పోయకుండా సహకరించాలని హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్ రైతులను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని రైతులను ఉద్దేశించి తన కార్యాలయంలో మాట్లాడారు. రైతులు రోడ్లపై దాన్యం పోయడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. రాత్రిపూట వాహనాలు నడిపే వాహనదారులకు ధాన్యం కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. గతంలో రోడ్లపై ధాన్యం పోయడం వల్ల చాలా ప్రమాదాలు జరిగి ప్రాణా నష్టం కూడా జరిగిన సంఘటనలు మర్చిపోకూడదని అన్నారు. దయచేసి రైతులు ఎవరు రోడ్లపై ధాన్యాన్ని వేయవద్దని సూచించారు.

## ఉద్యమకారుల ప్లీనరీ సమావేశాలకు హాజరుకండి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 04:** మంథనిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి అనంతరం సాంబయ్య మాట్లాడుతూ సికింద్రాబాద్ సీతాఫల్ మండి లో ఈ నెల 21న జరిగే ప్లీనరీ సమావేశానికి రాష్ట్ర కమిటి పిలుపు నివ్వడం జరిగిందని, అందుకని మంథని మండల ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని అలాగే సహాయ సహకారాలు అందించగలరని మండల కమిటి నిర్ణయించడం జరిగింది. సమావేశానికి హాజరై తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్, డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కందల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, మంథని మండల మహిళ అధ్యక్షురాలు మబ్బు ఓదమ్మ, రాష్ట్ర మహిళా కార్యదర్శిలు ముస్కె ఈశ్వరమ్మ, అక్కపాక లక్ష్మి, తెలంగాణ ఉద్యమకారులు మంథని సంపత్, పల్లె రాజయ్య, తాటి బుచ్చయ్య గౌడ్, ముసుకులప్రభాకర్ రెడ్డి,మిర్యాల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ గౌస్ పాషాను పరామర్శించిన వివేక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్4 (ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి గౌస్ పాషా సతీమణి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న బహుజన మేధావి డాక్టర్ వివేక్ శుక్రవారం గౌస్ పాషాను పరామర్శించి, వారికి ధైర్యాన్ని చెప్పి 10 వేల రూపాయల చెక్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క జర్నలిస్టులకు వారి కుటుంబానికి హెల్త్ ఇన్సూరెన్స్ ను తమ సంస్థ ద్వారా కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడా జర్నలిస్టుల ఇండ్ల విషయంలో,వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ వివేక్ అన్నారు. లేనిపక్షంలో ప్రజల విషయంలో తాము చేసే పోరాటంలో భాగంగా జర్నలిస్టుల విషయంలో కూడా పోరాటం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీనియర్ జర్నలిస్టు గౌస్ పాషాకుధైర్యం చెబుతూ తమ కుటుంబానికి అండగా ఉంటామని హామీఇచ్చారు.ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పెనుగొండ రామారావు, సీనియర్ జర్నలిస్ట్ డివైగిరి, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమానాయక్,గాడిపెల్లి శేఖర్,జర్నలిస్టుమధు,కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియాను పై ప్రజలకు అవగాహన కల్పించాలి...

**- జాతీయ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్.**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్.04(ది క్రైమ్ న్యూస్):** సికిల్ సెల్ అనీమియాను సమాజం నుండి పాలద్రోలుటకు క్షేత్ర స్థాయిలో పని చేసే ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని జాతీయ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో సికిల్సెల్ అనీమియా వ్యాధి పైన ఇప్పటి వరకు 1,56,925 మంది గిరిజనులకు స్క్రీనింగ్ నిర్వహించి అందులో 12 మందికి ఈ వ్యాధి నిర్ధారణ జరిగిందని ఈ వ్యాధికి సరిగా చికిత్స తీసుకొంటే వచ్చే తరానికి ఈ వ్యాధి రాకుండా కాపాడవచ్చని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ సికిల్ సెల్ అనేది ఒక వంశానుగత రక్త రుగ్మత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని, ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీర మంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువును సరఫరా చేస్తుంటాయన్నారు. కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్రరక్త కణాలు కొడవలి ఆకారంలో మార్పు చెందుతాయని, ఈ సికిల్సెల్ ఉన్న వారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్ గాను, ఒకటి మాములుగాను, ఉన్నట్లైతే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు వీళ్లకి మాములుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అయితే వివాహం చేసుకున్న దంపతులిద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లైతే వారికి పుట్టే పిల్లలకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణ వేణి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, స్థానిక తహసీల్దార్ భగవాన్ రెడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, డాక్టర్ మౌనిక, డిప్యూటి మాస్ మీడియా కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, పి డి యం లు, వైద్యాధికారులు, సూపర్వైజర్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు..

**- జమ్మికుంట సిఐ వరగంటి**





**జమ్మికుంట ఏప్రిల్ 4 (ది క్రైమ్ న్యూస్):** పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వహించగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, ఆర్ సి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలు, మైనర్ పిల్లల చేత వాహనాలు నడిపించిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. కౌన్సిలింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి, వారి డ్రైవింగ్ లైసెన్స్ వెంట ఉండేలా చూసుకోవాలని, అలాగే మద్యం తాగి వాహనాలు నడప రాదని విద్యార్థులకు, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను ఇవ్వకూడదని ఇస్తే మోటార్ వెహికల్ యాక్ట్ 2019 ప్రకారం 25 వేల జరిమానా మరియు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించ బడుతుందని సిఐ వరంగంటి రవి సూచించారు.

# నేడు గోదావఖనిలో పుట్ట నారాయణ వర్ధంతి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) ఏప్రిల్ 04:** రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన సింగరేణి అర్జీ-వన్ లోని ఆరు ఇంక్లయిన్ కోల్ ఫిల్లర్ గా పని చేస్తున్న కార్మికుడు అమరుడు స్వర్గీయ పుట్ట నారాయణ 47వ, వర్ధంతి శనివారం సాయంత్రం 6 గంటలకు గోదావరిఖనిలోని స్నేహ సాహితీ గ్రంధాలయం లో నిర్వహిస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యుడు పుట్ట రాజన్న ప్రకటనలో తెలిపారు. తన సోదరుడు పుట్ట నారాయణ 6వ గనిలో మొదటి షిఫ్టు అనంతరం గోదావరిఖనిలోని సింగరేణి సూపర్ బజార్ ఏరియా కు వస్తున్న క్రమంలో ఆనాడు ఆ ప్రదేశంలో హైద్రాబాద్ లో జరిగిన రమి జాభి ఘటన పై 1978 ఏప్రిల్ 4న ప్రజలు నిరసన గా ఆందోళన చేపట్టగా నిరసన కారులను చెదారగొట్టే క్రమం లో పోలీసులు జరిపిన కాల్పుల్లో మృతి చెందినట్లు తెలిపారు. ఆయన అమరత్వాన్ని పురస్కరించుకొని “47వ వర్ధంతి కార్యక్రమం లో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాల వారు,అభ్యుదయవాదులు, కార్మికులు, కళాకారులు, కార్మిక నాయకులందరూ ప్రతి ఒక్కరు పాల్గొనగలరని కోరారు.

# మొక్కను నాటిన ప్రభుత్వ విప్ ఆడ్లూరి



**ధర్మారం, ఎప్రిల్ 4 (ది క్రైమ్ న్యూస్):** పలు కార్యక్రమాల్లో భాగంగా మండలంలో పర్యటించి మొక్కను నాటిన ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో పలు కార్యక్రమాలలో భాగంగా పర్యటించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఆర్ డి ఓ తహసిల్దార్ తో కలిసి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి గోస తీర్చేందుకు సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం

- పేదలకు పట్టెడన్నం పెట్టడమే కాంగ్రెస్ లక్ష్యం
- తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం
- ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నాం
- స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పేదలకు పట్టెడన్నం పెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నుండి అమలు చేస్తున్న సన్నబియ్యం పథకంలో భాగంగా పెద్దపల్లి మండలంలోని పాలితం, కాసులపల్లి, అప్పన్నపేట, అందుగులపల్లి, రాఘవపూర్, రంగాపూర్, గౌరెడ్డిపేట, గుర్రాంపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పేదల ఆకలి గోస తీర్చేందుకు దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చౌక ధరల దుకాణలలో సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్థామని తెలిపారు. రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డుదారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. గత వానాకాలం నుండి సన్నవడ్లకు రైతులకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ చెల్లించి ధాన్యం కొనుగోలు చేశామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా ఇక నుంచి మేలురకం సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఉగాది పండుగ నుంచి పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా జరుగుతుందని, అవసరమైతే అదనపు షాపులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే సంవత్సరానికి రూ. 2 వేల 700 కోట్లు భరిస్తూ పేదల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ చెల్లించిన ఘనత రాష్ట్ర సర్కార్ కే దక్కిందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 59 కోట్ల 62 లక్షల రూపాయలను రైతు ఖాతాలలో బోనస్ క్రింద జమ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూ సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడతామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికీ రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న నాలుగేళ్ల కాలంలో నియోజకవర్గంలో దాదాపు 15 వేలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి ప్రజాపాలన చూసి ఓర్వలేక కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో కూడా బీజేపీ సన్న బియ్యం పంపిణీ చేసిందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప వైస్ చర్మన్ కూర మల్ల రెడ్డి, నూగిళ్ల మల్లయ్య, సింగల్ విండో చెర్మన్ చింతపండు సంపత్, సందవేణి రాజేందర్, అరె సంతూష్, ఏడల్లి శెంకర్, వెల్చాలా రాజయ్య, మండల సత్యనారాయణ రెడ్డి, ఆడెపు వెంకటేష్, గంట రామేశ్, కొమ్ము శ్రీనివాస్,సునీల్ గౌడ్, ముత్యాల నరేష్, అనిల్ యాదవ్, జెడల రాజు, బొక్కల సంతోష్, గౌస్, కొమ్ము కరుణకర్, అభిలాష్, సుధాకర్ రెడ్డి, రాకేష్, లక్ష్మణ్, మహేందర్, అశోక్ నరేందర్, శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు అన్ని పత్రాలు తప్పనిసరి

- వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్ పై సబ్ డివిజన్లో స్పెషల్ డ్రైవ్...
- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి





**హుజురాబాద్ ఏప్రిల్ 4 (ది క్రైమ్ న్యూస్):** వాహనాలు నడిపే వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి హెచ్చరించారు. శుక్రవారం కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు సబ్ డివిజన్ లో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హుజురాబాద్ సబ్ డివిజన్ లోని పలు ప్రాంతాలలో జరిపిన వాహన తనిఖీల్లో 16 మైనర్ డ్రైవింగ్ తో పాటు నెంబర్ ప్లేట్ లేని సుమారు 67 వాహనాలను వరకు సీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా వారి వెంట వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలని అన్నారు. వాహనానికి నెంబర్ ప్లేట్ సరిగా లేకున్నా నెంబర్ ప్లేట్ల పై పిచ్చి రాతలు రాసిన వాహనాన్ని సీజ్ చేస్తామని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నెంబర్ ప్లేట్ ఉండాలని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ విధిగా ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వలన ఎన్నో ప్రమాదాల భారి నుంచి కాపాడుకోవచ్చు అని అన్నారు. అలాగే మైనర్లకు డ్రైవింగ్ ఇస్తే వాహన యజమాని పై సెక్షన్ 181, 199(ఎ)కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి, ఎస్సై యూనిస్ అహ్మద్ అలీ ల తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ టాపర్ కన్నం హరిని అభినందించిన ఉపాధ్యాయులు



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 4(ది క్రైమ్ న్యూస్):** గ్రూప్ వన్ ఫలితాలలో 55వ ర్యాంకు వరకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ అయిన కరీంనగర్ పట్టణం 17వ డివిజన్ విద్యానగర్ కు చెందిన ఉపాధ్యాయులుకన్నం రమేష్, జ్యోతి దంపతుల కూతురు కన్నం హరిని విద్యానగర్ కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు , పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు మానువాడ శంకర్, పి ఆర్ టి యు కరీంనగర్ పట్టణ అధ్యక్షులు దొమ్మాట కరుణాకర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బొంగోని పరుశరాములు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిణి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందన్నారు.

# ఆర్థిక సాయం ఆత్మీయ పరామర్శ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 04:** మంథని మండలం గుంజపడుగు గ్రామపంచాయతీ పరిధిలోని పద్మశాలి వాడకు చెందిన అరిసెన పల్లి శ్రీనివాస్, కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెల్సిన తన చిన్ననాటి మిత్రుడు, సుంకు రామ్ చందర్ శుక్రవారం గుంజెపడుగు లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి 50000/- (యాభై వేల రూపాయల) ఆర్థిక సాయం అందించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈకార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, సుంకు వెంకటేశ్వర్లు, రమేష్, సదాశివ్, రాజశేఖర్, జగన్, శ్రీనివాస్, ప్రసాద్, కిరణ్, సురేష్, రబ్బానీ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాల పై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా ...

● ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ● అధికారులు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేయాలి ● గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి అభివృద్ధి చేపట్టాలి ● విద్య, వైద్యం అంతర్గత రోడ్ల అభివృద్ధి వేగంగా చేపట్టాలి ● జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్4(ది క్రైమ్ న్యూస్):** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి సంక్షేమ పథకాల పై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరైన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో అధికారులు అంకితభావంతో పనిచేసి గిరిజన, పేద బడుగు, బలహీన వర్గాల వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు. ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా ప్రాంతం భాగస్వామ్యం ఉన్నందున గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రాజెక్టు డైరెక్టర్ పూర్తి సహకారం అందించాలని, గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలలో అంతర్గత అభివృద్ధి పనులు, పెండింగ్ లను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కేసముద్రం మండలంలోని తిమ్మపేట గ్రామంలో (30) మంది గిరిజనుల భూసమస్య వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దంతాలపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు సమస్యను అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లికుదురు మండలంలో వరదలు, భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు కట్టలు తెగిపోయాయని వాటి మరమ్మత్తులు నిర్మాణాలకు ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నాయని వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని వెంటనే పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఫారెస్ట్, భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు మారిన ప్రభుత్వ పరంగా శాఖల పరంగా జరిగే పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అందుకు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి వరకు పూర్తి స్థాయిలో విధులు నిర్వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పాటు దాతల ద్వారా గ్రామాలు అభివృద్ధికి కృషి చేసుకోవాలని సూచించారు, ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి లి ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్పీ తిరుపతిరావు, తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, దేశి రామ్ శ్రీనివాస్, డి సి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, మరియన్న, వేముల సురేష్, ప్రేమ్ కుమార్, ఏ రవీందర్ రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# రేషన్ పై సన్నబియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, ఎప్రిల్ 4, (ది క్రైమ్ న్యూస్):** సన్నబియ్యాన్ని తీసుకుంటున్న ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ధర్మపురి పట్టణంలోని కమలాపూర్ చౌరస్తాలోని రేషన్ డీలరు షాపు నం.1 వద్ద డీలర్ సయ్యద్ అలీ (నవాబ్) ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ లత మరియు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లక్ష్మణ్ కుమార్ సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, ధర్మపురి మండలంలో 39 రేషన్ షాపులకు గాను18 వేల 5 వందల 35 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 52వేల 7వందల 96 మంది లబ్ధిదారులకు 3వేల 3వందల 25.57 క్వింటాళ్ల సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందనీ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నమని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంతుందని, పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలకులు వారి గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పాలని పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారా అని ప్రశ్నించారు. దరఖాస్తు చేసుకున్న పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారా అని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, సన్నబియ్యాన్ని తీసుకుంటున్న ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఇందుములంగా శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, అదే విధంగా రేషన్ డీలర్లు కూడా 5వేల రూపాయల వేతనం, బియ్యం సరఫరాలో తరుగు, హమాలీ ఖర్చులు వంటి కొన్ని సమస్యలను మా దృష్టికి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణి

◆ చారిత్రాత్మకమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**భూపాలపల్లి/కాటారం/ఏప్రిల్ - 4(ది క్రైమ్ న్యూస్):** శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కొండపర్తి పద్మకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1 నుండి పిడిఎస్ లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యిందని తెలిపారు గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం మరియు మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడుతారని, వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది కాబట్టి సన్నబియ్యం వినియోగాన్ని పెంచడానికి మరియు దొడ్డు బియ్యం రీ సైక్లింగ్ ను అరికట్టడానికి చౌక దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అయినా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో రేషన్ డీలర్లు బాగస్వాములని, ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సక్రమంగా పంపిణీ చేయాలని, మీ సమస్యలను సానుకూలంగా పరిష్కారిస్తామని, లబ్ధిదారులకు క్రమం తప్పకుండా సన్న బియ్యం ఇవ్వాలని సూచించారు. నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు సన్నరకం ధాన్యానికి 2 వేల కోట్ల రూపాయలు బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. ప్రతి వ్యక్తికి 6 కిలోలు చొప్పున పంపిణీ చేస్తున్నామని నలుగురున్న కుటుంబానికి నెలకు దాదాపు 1400 రూపాయలు ఆదా జరుగుతున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 41,045 మంది కార్డుదారులున్నారని ఈ పథకం అమలుతో 1,17,069 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 15 రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాభితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు. నిలువ నీడలేని నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఎలాంటి పైరవీలకు తావులేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి ఈ నెల 14 చివరి తేదీ అని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని అయి నప్పటికి ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐయితా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, పౌర సరఫరాల డిఎం రాములు, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, కాటారం డివిజన్ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.





## ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్య పరిష్కరించాలి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 04:** మంథని ఆర్టీసీ డిపో గేటు ముందు ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డియం కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ.. ఆర్టీసీలో రిటైర్డ్ అయిన కార్మికులు దాదాపు 24వేల మంది ఉన్నారని వీరి సమస్యలను పరిష్కరించడంలో ఆర్టిసి యజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.రిటైర్డ్ అయిన కార్మికులకు హయ్యార్ పెన్షన్ అమలు చేయాలని 2017 ఒప్పందం ప్రకారం ఏరియల్స్ చెల్లించాలని రిటైర్డ్ అయిన కార్మికులకు సూపర్ లగ్జరీ బస్సులో భార్యా,భర్తలకు అవకాశం కల్పించాలని ఇంకా అనేక రకాల సమస్యలు ఉన్నాయని వీటన్నింటిని ఆర్టీసీ యజమాన్యంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆర్ల సందీప్ ,వేల్పుల సురేష్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యుఎస్ మంథని డీపో అధ్యక్షులు పల్లెర్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి జిల్లా ఎస్ఈ మాధవరావు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 04:** సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పెద్దపల్లి జిల్లా ఎన్ పి డి సి ఎల్ సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ మాధవరావు అన్నారు.సామాజిక బాధ్యతలో భాగంగా విద్యుత్ ఉద్యోగులు తమ విధి నిర్వహణతో పాటుగా సమాజ సేవలోనూ ముందుంటున్నారని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కె .మాధవరావు తెలిపారు. ఉద్యోగులు ప్రతి నెల తమ జీతంలో నుంచి సమర్ధవంతంగా నిర్వహిస్తున్న స్ఫూర్తి మానసిక వికలాంగుల స్వచంద సంస్థ పెద్దపల్లి కు రూ .20000/- ఆర్థిక విరాళాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెల ఈ విరాళం వారి ఖాతాకు నేరుగా జమ చేయూట ద్వారా మానసిక వికలాంగులకు , వృద్దులకు , అనాధలకు, వితంతువులకు మొదలగు వారికి చేతనైన సహాయం అందిస్తున్నామని అన్నారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రోత్సహంతో స్వచ్ఛందంగా ప్రతి ఒక్క ఉద్యోగి ముందుకు వచ్చి వీలైనంత సహాయం అందించడం ఎంతో సంతృప్తి ఇస్తుందని చెప్పారు . ప్రతి నెల వారిని ఆర్థికంగా ఆదుకోవడం వలన వారికి ఎంతో కొంత మేరకు సహాయం అందుతున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులుగా ప్రతి ఇంట్లో వెలుగుల ప్రసారం అందిస్తున్నట్లు సహాయాన్ని ఆశిస్తున్నటువంటి వారి జీవితాల్లో కూడా వెలుగులు నింపుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. మా వంతుగా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలనే సంకల్పంతో చేస్తున్న ఈ మంచి ప్రయత్నం, భవిషత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా మారుతుందని నమ్ముతున్నామన్నారు .

## గ్రామ స్వరాజ్యం గంగలోన కలిసే..

- పల్లెల్ని పూర్తిగా..మరిచిన ప్రభుత్వం. - స్థానిక ఎన్నికల ఊసే లేదు. - అభివృద్ధికి దూరమవుతున్న పల్లెలు. - అందుబాటులో ఉండని అధికారులు.- ఇంకా ఎన్నాళ్లీ స్పెషల్ ఆఫీసర్ల పాలన?

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో :** పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు... అవి అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్టు.ఈ మాటలు అన్నది ఎవరో కాదు సాక్షాత్తు జాతిపిత మహాత్మా గాంధీ. మరి ఆ గాంధీ వారసులము అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత గ్రామ పాలనను పూర్తిగా గాలికి వదిలేసారు . రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం... తర్వాత గ్రామ సర్పంచుల పదవీకాలం ముగియడం ఇంచుమించుగా కొద్దిపాటి తేడాతో జరిగి పోయాయి.అంటే సుమారు ఏడాదిన్నర కాలంగా గ్రామాల్లో సర్పంచులు, పాలకవర్గాలు అనేవి లేకుండా స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసా....గుతున్నది. వాళ్లకున్న పనులు చాలవన్నట్టు ప్రభుత్వం వీళ్లనెత్తి మీద ఈ బరువును మోపడంతో బతుకు జీవుడా అన్నట్టు కాలం వెలదీస్తున్నారే తప్ప అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడం... రాకపోవడంతో వాళ్లు కూడా దృష్టిని కేంద్రీకరించలేక చేతులెత్తేస్తున్నారు. వాళ్ల కార్యాల య పనులనే సక్రమంగా చేయలేక ఏన్లకు ఏళ్లుగా కాలయాపన చేసే అధికారులకు సంబంధం లేని సర్పంచ్ పదవిని అంటగట్టడం మోయలేని గుదిబండను వాళ్ళ నెత్తిమీద పెట్టడం లాంటిదే. ఆయా రాం గయా రామ్ ల లాగా గ్రామాలకు వస్తున్న అధికారులు ప్రస్తుతం ఉపాధి హామీ పనులు తప్ప వేరే ఏ విధమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టలేక పోతున్నారు. తద్వారా గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. మహాత్మా గాంధీ వారసులం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ... నేడు రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపకుండా గ్రామపంచాయతీలను ఏడాదిన్నరగా నిర్వీర్యం చేస్తున్నది. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని చేజేతులా గంగలోన కలుపుతున్నది . గ్రామాల్లో పాలకవర్గాలు కొలువుతీరనిదే కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల కావు. ఈ విషయం ప్రభుత్వ పెద్దలకు తెలియంది కాదు.పోనీ రాష్ట్ర ఖజానా నుండి ఏవైనా అభివృద్ధి పనులు చేస్తున్నారా అంటే దానికి కూడా అతిగతి లేదు. అవ్వ పెట్టదు అడుక్కొని తిననివ్వదు.... అన్న చందంగా పల్లెలను తయారు చేసిందీ రేవంత్ సర్కార్. హైడ్రా కూల్చివేతలు, మూసి ప్రక్షాళనలు, హెచ్సీయూ భూముల అమ్మకాల మీద ఉన్న ప్రేమ,ఉత్సాహం లో ఆవగింజంతైనా గ్రామ పాలకవర్గాలను కొలువు తీర్చడంలో చూపించడం లేదు. ఇదిగో.... అదిగో స్థానిక ఎన్నికలు అంటూ ఊరించడమే తప్ప ఇంతవరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడ్డది లేదు. రేపు మాపు అంటూ కాలయాపన జరగడంతో పల్లెల్లో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయింది . పల్లె ప్రజలు తమ ఇబ్బందులను ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారు. స్పెషల్ ఆఫీసర్ల పాలన త్వరగా ముగిసి స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం వెంటనేపచ్చ జెండా ఊపాలని పల్లెలు ఎదురు చూస్తున్నాయి.

# స్పోర్ట్స్

# కీలక వికెట్లతో సత్తా చాటిన వైభవ్ అరోరా



సన్ రైజర్స్ ఆటతీరు మారలేదు. వరుసగా మూడో మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓటమిపాలైంది. తొలుత బౌలింగ్ లో భారీ పరుగులు సమర్పించుకున్న సన్.. ఆ తర్వాత బ్యాటింగ్ లోనూ తేలిపోయింది. దీంతో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ చేతిలో 80 పరుగులతో ఓటమి పాలైంది. గురువారం కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసింది. స్టార్ ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ (60)తో విధ్వంసం సృష్టించాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (1-29) పొదుపుగా బౌలింగ్ చేశాడు. అనంతరం ఛేదనలో సన్ రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హెన్రిచ్ క్లాసెన్ (21 బంతుల్లో 33, 2 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన వైభవ్ అరోరా 3 టాప్ వికెట్లతో సత్తాచాటాడు., వరుణ్ చక్రవర్తి కూడా మూడు కీలక వికెట్లతో ఆకట్టుకున్నారు. ఈ ఫలితంలో హ్యాట్రిక్ పరాజయాలను సన్ నమోదు చేసింది. పట్టికలో పదోస్థానానికి దిగజారింది. ఇక టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ కు శుభారంభం దక్కలేదు. వికెట్ కీపర్ బ్యాటర్ క్వింటన్ డికాక్ (1), సునీల్ నరైన్ (7) త్వరగా ఔటయ్యారు. ఈ దశలో అజింక్య రహానే కెప్టెన్ ఇన్నింగ్స్ (38)తో సత్తా చాటగా, అంగ్‌క్రిష్ రఘువంశీ మెరుపు ఫిఫ్టీ (32 బంతుల్లో 50, 5 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటాడు. వీరిద్దరూ ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని ఇన్నింగ్స్ ను నిలబెట్టారు. వీరిద్దరూ వెనుదిరిగాకా వెంకటేశ్, రింకూ సింగ్ జోడీ కీలకదశలో చెలరేగి జట్టును భారీ స్కోరు అందించింది. వీరిద్దరూ ఐదో వికెట్ కు 91 పరుగులు జోడించారు. చివరి నాలుగు ఓవర్లలో 78 పరుగులు సాధించడంతో విన్నింగ్ స్కోరును కేకేఆర్ సాధించగలిగింది. భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన సన్ రైజర్స్ కు శుభారంభం దక్కలేదు. తొలి బంతినే బౌండరీకి తరలించిన ట్రావిస్ హెడ్ (4) ఆ తర్వాత బంతికే ఔటయ్యాడు. ఆ తర్వాత కాసేపటికే అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ చెరో రెండు పరుగులు చేసి వెనుదిరిగారు. దీంతో 9-3తో సన్ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన పేసర్ వైభవ్ అరోరా కీలకమైన హెడ్, ఇషాన్ వికెట్లను తీశాడు. ఆ తర్వాత నితీశ్ రెడ్డి (19) , కమిందు మెండిస్ (27)తో కాసేపు వికెట్ల పతనాన్ని ఆపారు. అయితే శుభారంభం దక్కిన తర్వాత, చెత్త షాట్ తో నితీశ్ వికెట్ పారేసుకున్నాడు. ఆ తర్వాత కాసేపటికి కమిందు కూడా ఔటయ్యాడు. ఇక క్రీజులో హెన్రిచ్ క్లాసెన్ ఉన్నంత సేపు సన్ గెలుపు గురించి ఆలోచన కలిగింది. అయితే రెండు సిక్సర్లు కొట్టి, ఆఖరికి తను కూడా వెనుదిరగడంతో సన్ కు ఓటమి ఖాయమైంది. ఈ మ్యాచ్ లో భారీ పరాజయం పాలవడంతో పట్టికలో సన్.. పదో స్థానంలో సన్ నిలిచింది. వైభవ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

## ఐపీఎల్‌కు ధోని ఎంతో విలువ తీసుకోచ్చాడు

### మరింత వన్నె తేవడంలో ధోనిదే కీలక పాత్ర

### భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చిన క్రిస్ గేల్

వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ క్రిస్ గేల్ ఐపీఎల్‌లో చాలా కాలం పాటు ఆధిపత్యం చెలాయించాడు. ఐపీఎల్‌లోని చాలా రికార్డులు ఇప్పటికీ క్రిస్ గేల్ పేరు మీద నమోద చేయబడ్డాయి. 2013లో పుణె వారియర్స్ క్రిస్ గేల్ 175 పరుగులు చేశాడు. ఇది ఐపీఎల్ చరిత్రలోనే ఓ బ్యాటర్ చేసి అత్యధిక స్కోరు. క్రిస్ గేల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. భారత క్రికెట్ గురించి క్రిస్ గేల్ కు చాలా వరకు తెలుసు. ఈ క్రమంలో క్రిస్ గేల్ కొంత మంది భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని క్రేజ్ గురించి కూడా క్రిస్ గేల్ మాట్లాడాడు. ఐపీఎల్‌కు ఎంఎస్ ధోని ఎంతో విలువ తీసుకోచ్చాడని గేల్ చెప్పాడు. మరింత వన్నె తేవడంలో ధోనిదే కీలక పాత్ర అని అన్నాడు. వెస్టిండిస్ దిగ్గజం క్రిస్ గేల్ భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇస్తూ ఆసక్తికరమైన విషయాలు చెప్పాడు. భారత క్రికెటర్ల రేటింగ్ ఇవ్వాల్సి వస్తే.." రుతురాజ్ గైక్వాడ్‌కు 7, యశస్వి జైస్వాల్‌కు 9, శుభ్‌మన్ గిల్‌కు 9 రేటింగ్ ఇస్తాను. సన్ రైజర్స్ హైదరాబాద్ కు అద్భుత ఆరంభాలు ఇచ్చిన అభిషేక్ శర్మకు 8 మార్కులు కేటాయిస్తా. కేఎల్ రాహుల్‌కు 8, సూర్యకుమార్ యాదవ్‌కు 9, హార్దిక్ పాండ్యాకు 7 మార్కులు ఇస్తాను. శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ లకు చెరో 8 మార్కులు ఇస్తాను."అని క్రిస్ గేల్ వెల్లడించాడు. ఇదిలా ఉండగా.. లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేయడంపై విమర్శలు ఎదుర్కొంటున్న ఎంఎస్ ధోనికి క్రిస్ గేల్ మద్దతు ఇచ్చాడు. ఐపీఎల్‌కు ధోని చాలా ముఖ్యమని క్రిస్ గేల్ అభిప్రాయపడ్డాడు. ధోనితో ఐపీఎల్ కు విలువ పెరుగుతుందని.. అతడు ఎంతకాలం ఆడాలనుకుంటే అప్పటిదాకా కొనసాగించాలని అన్నాడు. ఐపీఎల్ నుంచి ధోని తప్పుకోవాలని ఎవరూ అనుకోవద్దన్నాడు. గొప్ప వ్యక్తిపై మనం అలా స్పందిస్తే అభిమానులకు తప్పుడు సందేశం వెళ్తుందన్నాడు. తన జట్టును ఛాంపియన్ గా నిలిపిన ధోని ఒక వేళ టోర్నీ నుంచి నిష్క్రమిస్తే సీఎస్కే కాదు.. టోర్నీకి కూడా ఇబ్బందికరమేనని క్రిస్ గేల్ అన్నాడు. ధోని లాంటి వ్యక్తికి మీరు అలాంటి సందేశం పంపకూడదని.. ఎందుకంటే ధోని ఐపీఎల్‌కు చాలా విలువను తీసుకొచ్చాడని క్రిస్ గేల్ పేర్కొన్నాడు. ఈ సీజన్ లో 9వ నంబర్ లో ధోనీ బ్యాటింగ్ కు రావడం గేల్ స్పందించాడు. ధోని ఎక్కడ ఆడినా అభిమానులు భారీగా వస్తారని.. ఇలాంటి వ్యక్తితో ఐపీఎల్ విలువ భారీగా పెరుగుతూనే ఉంటుందన్నాడు. ఇప్పటికీ ఎంఎస్ ధోని వికెట్ కీపింగ్ నైపుణ్యం అద్భుతమని చెప్పుకొచ్చాడు. ప్రతి ఒక్కరూ ధోని నైపుణ్యాలను చూడాలనుకుంటారని.. ధోని 11వ స్థానంలో వచ్చినా ఇబ్బందేం లేదన్నాడు. ధోనిని మైదానంలో చూసేందుకే ఫ్యాన్స్ స్టేడియాలకు వస్తారని.. ధోని వల్లే ప్రేక్షకులు సీఎస్కేకు మద్దతు ఇస్తారని క్రిస్ గేల్ చెప్పుకొచ్చాడు.



## రేర్ టాలెంట్ బౌలర్ కమిందు మెండిస్

ఐపీఎల్లో గురువారం మ్యాచ్ లో అద్భుతం చోటు చేసుకుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ అరంగేట్ర ఆటగాడు, కమిందు మెండిస్ జాదూ చేశాడు. శ్రీలంకకు చెందిన ఈ ఆల్ రౌండర్ కు విశేష ప్రతిభ ఉంది. రెండుచేతులతోనూ స్పిన్ వేయగల నైపుణ్యం అతని సొంతం. తాజాగా కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో తన మాయజాలాన్ని ప్రదర్శించాడు. అలాగే ఒక్క ఓవర్ వేసి అంగ్ క్రిష్ రఘువంశీ వికెట్ ను కూడా సాధించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్లో ఎప్పటి నుంచో ఇలా రెండు చేతులతో వేస్తున్న కమిందు.. ఐపీఎల్లో మాత్రం తొలిసారి తన ఘనతను ప్రదర్శించాడు. ఇక ఇన్నింగ్స్ 13వ ఓవర్ వేసిన కమిందు.. లెఫ్ట్ హేండ్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ కు కుడి చేతితోనూ, రఘువంశీకి ఎడమ చేతితోనూ బౌలింగ్ చేసి సానుకూల ఫలితాన్ని పొందాడు. ఇలా రెండు చేతులతోనూ బౌలింగ్ చేయడాన్ని అంబిడక్ట్రస్ బౌలింగ్ అని అంటారు. అయితే ఈమ్యాచ్ లో సన్ కెప్టెన్ పాట్ కమిన్స్ కేవలం ఒక్క ఓవర్ మాత్రమే కమిందుకు ఇవ్వడం విశేషం. ఇక కమిందు రెండు చేతులతోనూ బౌలింగ్ చేస్తున్న వీడియో తాజాగా వైరలైంది. ఇదేప్పుడు తాము చూడలేదని, కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు విపరీతంగా నెటిజన్లు చేస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో తన బ్యాటింగ్ ప్రతిభను కూడా కమిందు చాటుకున్నాడు. మూడు వికెట్లు పడటంతోనే ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే తను బ్యాటింగ్ కు వచ్చాడు. ఆ తర్వాత తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (19)తో 35 పరుగుల మంచి భాగస్వామ్యం ఏర్పాటు చేశాడు. ఇక కుదురుకున్నాక రెండు భారీ సిక్సర్లు కూడా బాదాడు. మొత్తానికి 20 బంతుల్లో 27 పరుగులు చేసిన కమిందు.. ఒక ఫోర్, రెండు సిక్సర్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో తను ఔటయ్యాడు. ఆల్ రౌండర్ గా తనకు మంచి భవిష్యత్తు ఉందని అభిమానులు పేర్కొంటున్నారు. తనకు తరచూ తుదిజట్టులో చోటు కల్పించాలని సూచిస్తున్నారు. గత సీజన్ లో సంచనల బ్యాటింగ్ తో అల్లాడించిన సన్.. ఈ సీజన్ లో చతికిల పడుతోంది. తాజాగా వరుసగా మూడో మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓటమిపాలైంది. తొలుత బౌలింగ్ లో భారీ పరుగులు సమర్పించుకున్న సన్.. ఆ తర్వాత బ్యాటింగ్ లోనూ తేలిపోయింది. దీంతో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ చేతిలో 80 పరుగులతో ఓటమి పాలైంది. గురువారం జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసింది. స్టార్ ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ (60)తో విధ్వంసం సృష్టించాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (1-29) పొదుపుగా బౌలింగ్ చేశాడు. అనంతరం ఛేదనలో సన్ రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హెన్రిచ్ క్లాసెన్ (21 బంతుల్లో 33, 2 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన వైభవ్ అరోరా 3 టాప్ వికెట్లతో సత్తాచాటాడు., వరుణ్ చక్రవర్తి కూడా మూడు కీలక వికెట్లతో ఆకట్టుకున్నారు. ఈ ఫలితంలో హ్యాట్రిక్ పరాజయాలను సన్ నమోదు చేసింది. పట్టికలో పదోస్థానానికి దిగజారింది. ఇక తమ తర్వాతి మ్యాచ్ ను హైదరాబాద్ లో గుజరాత్ టైటాన్స్ తో ఆదివారం (ఈనెల 6న) సన్ ఆడబోతోంది.

## పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోయింది



కథ మారలేదు.. తీరు మారలేదు.. మాజీ చాంపియన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్ వరుసగా మూడో మ్యాచ్ లోనూ హారిబుల్ గా ఇన్నింగ్స్ ను స్టార్ట్ చేసింది. కోల్ కతాలో గురువారం కోల్ కతా నైట్ రైడర్స్ తో ప్రారంభమైన మ్యాచ్ లో సన్ రైజర్స్ పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా విధ్వంసక ప్లేయర్లు ట్రావిస్ హెడ్ (4), అభిషేక్ శర్మ (2), ఇషాన్ కిషన్ (2) త్వరగా ఔటయ్యారు. దీంతో 9 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడింది. ఒక వైపు వైభవ్ అరోరా రెండు వికెట్లు తీయగా, హర్షిత్ రాణా ఒక వికెట్ తీశాడు. నిజానికి శ్రీలంక బ్యాటర్ కమింద్ మెండిస్ క్యాచ్ ను కేకేఆర్ ఆల్ రౌండర్ రసెల్ అర్నాల్డ్ వదిలెయ్యడంతో మరో వికెట్ పడకుండా ఎస్ఆర్ హెచ్ బతికి పోయింది. లేకపోతే నాలుగు వికెట్లు కోల్పోయి మరింత కష్టాల్లో పడిపోయేదే.. సన్ రైజర్స్ ఓటమికి ఇదే మెయిన్ కారణమనడంలో ఎలాంటి సందేహం లేదు.. టాపార్డర్ విఫలం కావడం జట్టు విజయవకాశాలను దెబ్బ తీస్తోంది. గత సీజన్లో అగ్రెసివ్ క్రికెట్ తో ఎంతో మంది అభిమానుల మనసు దోచిన ఎస్ఆర్ హెచ్ ఈసారి మాత్రం ఎదురీదుతోంది. ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్ ల్లో ఒక్కదాంట్లో గెలిచి, 3 మ్యాచ్ ల్లో ఓడిపోయింది. నిజానికి తన పేరుకు తగ్గట్లు రాజస్థాన్ రాయల్స్ పై మాత్రమే భారీస్కోరు సాధించింది. 286 పరుగులతో సెకండ్ ఐపీఎల్ హయ్యేస్ట్ స్కోరు సాధించింది. ఆ తర్వాత 300 పరుగుల మార్కును క్రాక్ చేస్తుందా అని ఆశగా ఎదురు చూశారు. అయితే అప్పటి నుంచి సీన్ మారింది. లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పై బ్యాటింగ్ వైఫల్యం కనీసం రెండు వందల స్కోరును దాటలేక పోయింది. తాజాగా కేకేఆర్ చేతిలో 80 పరుగులతో ఓడిపోయింది. ఇక ఈ మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ భారీ స్కోరు సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు సరిగ్గా 200 పరుగులు చేసింది. విధ్వంసక్ ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ (29 బంతుల్లో 60, 7 ఫోర్లు, 3 సిక్సర్లు) స్టన్నింగ్ ఫిఫ్టీతో అదరగొట్టాడు. గతేడాది మెగా వేలంలో రూ.23.75 కోట్లకు తనను కొనుగోలు చేసినందుకుగాను వెంకటేశ్.. కేకేఆర్ కు న్యాయం చేశాడు. ఒక దశలో 160 పరుగులు కూడా డౌట్ అన్న దశలో రింకూ సింగ్ (17 బంతుల్లో 32 నాటౌట్, 4 ఫోర్లు, 1 సిక్సర్)తో కలిసి వెంకటేశ్ భారీ స్కోరును జట్టుకు అందించారు. వీరిద్దరూ 41 బంతుల్లో 91 పరుగులు చకచకా చేయడంతో కేకేఆర్ 200 పరుగుల మార్కును క్రాస్ చేసింది. అనంతరం ఛేదనలో సన్ రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకే కుప్పకూలింది. హెన్రిచ్ క్లాసెన్ (33) టాప్ స్కోరర్. వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి చెరో మూడు వికెట్లతో సన్ ను దెబ్బ తీశారు.



## ఐపీఎల్ నుంచి వైదొలిగిన కగిసో రబాడా

గుజరాత్? టైటాన్స్? జట్టుకు చెందిన బౌలర్ కగిసో రబాడా ఐపీఎల్? నుంచి వైదొలిగాడు. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సౌతాఫ్రికా పేసర్ స్వదేశం వెళ్లిపోయాడు. ఈ మేరకు గుజరాత్? టైటాన్స్ ఓ ప్రకటన విడుదుల చేసింది. అయితే రబాడ స్వదేశం నుంచి ఎప్పుడు తిరిగి వస్తాడో, జట్టుతో ఎప్పుడు చేరుతాడో మాత్రం వెల్లడించలేదు. ఐపీఎల్ 2025లో గుజరాత్? టైటాన్స్? ఆడిన రెండు మ్యాచ్?ల్లో ఆడాడు రబాడా. ఈ రెండు మ్యాచ్?లో రెండు వికెట్లు పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్‌పై 1/41, ముంబయి ఇండియన్స్‌పై 1/42 బౌలింగ్ గణాంకాల్ని నమోదు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్?లో రబాడకు అవకాశం రాలేదు. అతని స్థానంలో జట్టులోకొచ్చిన అర్షద్ ఖాన్ కీలకమైన విరాట్ కోహ్లీ వికెట్ తీశాడు. రబాడ గైర్హాజరీలో జెరాల్డ్ కొయెట్జీ (దక్షిణాఫ్రికా) లేదా ఆల్ రౌండర్ కరీమ్ జన్నత్ (అఫ్గానిస్తాన్)ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అలాగే కివీస్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్ ఇంకా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అతడిని జట్టులోకి తీసుకునే అవకాశాలు లేకపోలేదు. దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడాను గుజరాత్ టైటాన్స్ ఈ ఐపీఎల్ మెగా వేలంలో రూ.10.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ కెరీర్?లో రబాడాకు మంచి రికార్డు ఉంది. ఆడిన 82 మ్యాచ్?ల్లో 22.29 యావరేజ్?తో 119 వికెట్లు పడగొట్టాడు.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో గుజరాత్ టైటాన్స్ నాలుగో స్థానంలో ఉంది. మూడు మ్యాచ్?ల్లో రెండింట్లో గెలిచింది. మొదటిస్థానంలో పంజాబ్, రెండో ప్లేస్?లో దిల్లీ, ఆ తర్వాతి స్థానాల్లో ఆర్సీబీ, గుజరాత్, కేకేఆర్, ముంబయి ఇండియన్స్, లఖ్?నవూ, చెన్నై, రాజస్థాన్, సన్ రైజర్స్ ఉన్నాయి. కాగా, గుజరాత్ టైటాన్స్ తన తదుపరి మ్యాచ్?లో ఏప్రిల్ 6న సన్?రైజర్స్ హైదరాబాద్?తో తలపడనుంది. ఏప్రిల్ 9న రాజస్థాన్ రాయల్స్?ను ఢీకొట్టనుంది.

## రహానె, జైస్వాల్ మధ్య విభేదాలు నిజమేనా?

### గోవాలో జైస్వాల్ చేరడం సంచలనం!

యంగ్ టాలెంటెడ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్ ముంబైని విడిచిపెట్టి తదుపరి డొమెస్టిక్ సీజన్ కోసం గోవాలో చేరడం సంచలనంగా మారింది. అతను గోవాకు ఎందుకు మారడని అభిమానులలో ఇప్పటికీ ఒక ప్రధాన చర్చనీయాంశంగా ఉంది. 25-26 సీజన్ నుండి ఎలైట్ గ్రూప్‌లో పోటీ పడే హక్కులను సంపాదించిన గోవా తరపున ఆడేందుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి %చీూజ% కోసం జైస్వాల్ అభ్యర్థించాడు. గోవా తనకు కెప్టెన్సీ ఆఫర్ చేసినందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని జైస్వాల్ అన్నాడు. "గోవా నాకు కొత్త అవకాశాన్ని ఇచ్చింది, నాకు నాయకత్వ పాత్రను అందించింది.నా మొదటి లక్ష్యం భారతదేశానికి బాగా రాణించడమే, నేను జాతీయ డ్యూటీలో లేనప్పుడల్లా, గోవా తరపున ఆడుతూ డొమెస్టిక్ టోర్నమెంట్‌లో ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తాను" అని జైస్వాల్ పేర్కొన్నాడు. అయితే జైస్వాల్ ముంబై జట్టును వీడేందుకు మరో కారణం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలె రహానెతో జరిగిన గొడవే అందుకు కారణం అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. జమ్మూ కశ్మీర్‌తో రంజీ ట్రోఫీ మ్యాచ్ సందర్భంగా జైస్వాల్ కెప్టెన్ రహానే కిట్‌ను తన్నాడని సమాచారం. ముంబై కోచ్ ఓంకార్ సాల్వి, కెప్టెన్ రహానే.. జైస్వాల్ నిబద్ధతను ప్రశ్నించడంతో, యువ ఓపెనర్ కోపంగా ఉన్నాడని తెలుస్తోంది. దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్, వెస్ట్ జోన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో, ప్రత్యర్థి బ్యాట్స్‌మన్‌పై పదేపదే స్లెడ్జింగ్ చేసినందుకు జైస్వాల్‌ను కెప్టెన్ రహానే బయటికి పంపించాడు. జైస్వాల్ సౌత్ జోన్ బ్యాట్స్‌మన్ రవితేజను స్లెడ్జింగ్ చేస్తుండగా, అంపైర్ పదే పదే హెచ్చరించినప్పటికీ, జైస్వాల్ ఆగలేదు. అతను లైన్ దాటుతున్నానని భావించిన రహానే.. జైస్వాల్‌ను గ్రౌండ్ వదిలి బయటికి వెళ్లాలని ఆదేశించాడు. ఈ విషయంలో రహానెపై జైస్వాల్ కోపం పెంచుకున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయంలో ఇద్దరి మధ్య గొడవ కూడా జరిగినట్లు సమాచారం. అలాగే రంజీల్లో ముంబై సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధించినప్పటికీ, విదర్భతో జరిగిన మ్యాచ్ ముందు రోజు జైస్వాల్ జట్టును విడిచిపెట్టి ఇంటికి తిరిగి వెళ్లినట్లు సమాచారం. ముంబై ఓడిపోయిన తర్వాత, చీఫ్ సెలెక్టర్ సంజయ్ పాటిల్ ఈ విషయమై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ముంబై కెప్టెన్‌తో పాటు ముంబై క్రికెట్ అసోసియేషన్‌తో విభేదాల కారణంగానే జైస్వాల్ ముంబైని వీడి గోవాకు వెళ్తున్నట్లు తెలుస్తోంది.

# సొంత వివాదాలకంటే ప్రజా సమస్యలపై ఎక్కువ దృష్టి

## ఆస్తుల విషయాలకు ఇచ్చిన కవరేజీ.. ప్రజా సమస్యలపై ఎందుకివ్వడం లేదు

## మోదీ ఏపీకి వస్తే కచ్చితంగా ప్రశ్నిస్తాం : వైఎస్ షర్మిల



అమరావతి : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా జగన్ కంటే ఎక్కువగా ప్రజా సమస్యలపై స్పందిస్తానని కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల అన్నారు. విజయవాడలో షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి పవర్ షేర్ల విషయంలో జగన్, షర్మిల మధ్య వివాదంపై మీడియా ప్రతినిధులు ఆమెను ప్రశ్నించారు. అయితే మీడియా ప్రతినిధుల తీరుపై షర్మిల అసహనం వ్యక్తం చేశారు. తాను ప్రజా సమస్యలపై మాట్లాడితే దాన్ని హైలెట్ చేయడం లేదని, ఇతర అంశాల గురించి మాట్లాడినప్పుడు మాత్రం కవరేజీ ఇస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జగన్‌తో తనకున్న విబేధాల గురించి మాట్లాడతానని, అంతకంటే ముందు ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన అవసరం ఉందని షర్మిల అభిప్రాయపడ్డారు. వైఎస్ జగన్ డబుల్ స్టాండర్డ్ రాజకీయాలు మరోసారి బయటపడ్డాయని విమర్శించారు. వక్ఫ్ బిల్లు అంశంలో వైసీపీ ద్వంద్వ వైఖరి ఖండిస్తున్నాని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును నిన్నటి వరకూ వ్యతిరేకిస్తున్నట్లు వైసీపీ కబుర్లు చెప్పిందని.. ఎన్డీఏకు బలం ఉన్న లోక్ సభలో వ్యతిరేకించి.. కేంద్రానికి కీలకమైన రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటేసిందని మండిపడ్డారు. జగన్ సూచనలతోనే రాజ్యసభలో ఆ పార్టీ ఎంపీలు వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఓటింగ్ తర్వాత విప్ జారీతో వైసీపీ డ్రామా ఆడిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ మళ్లీ వచ్చి మట్టి, నీరు ఇచ్చి వెళ్లిపోతారా?. ప్రధాని మోదీ మమ్మల్ని కలిసే అవకాశం ఇస్తే కచ్చితంగా మేం ప్రశ్నిస్తామన్నారు. కానీ, మోదీ వచ్చినప్పుడు మా పార్టీ వాళ్లను హౌస్ అరెస్టులు చేస్తారు కదా?. నేను మాట్లాడే ప్రజా సమస్యల కన్నా.. నేను మాట్లాడే ఇతర అంశాలనే మీడియా హైలెట్ చేస్తోందన్నారు. నిన్న కూడా వక్ఫ్ యాక్ట్ అంశం వదిలిపెట్టి వివేకా హత్య అంశాన్నే మీడియా హైలెట్ చేసిందని తెలిపారు. జగన్ వాదనలపై మాట్లాడితే పోలవరం అంశం పక్కకు వెళ్లి మిగిలిన అంశాలు హైలెట్ అవుతున్నాయి. ప్రజా సమస్యలపై మాట్లాడినప్పుడు నాకు కవరేజి ఇవ్వాలని కోరారు. జగన్ రెడ్డి స్వయంగా ఏంఓయూపై సంతకం పెట్టారు. నా పిల్లలకు ఆస్తి ఇస్తున్నట్లు ఆయనే ప్రకటించారు. గిఫ్ట్ డీడ్‌ను మా అమ్మ విజయలక్ష్మికి జగన్ చేశారు. గిఫ్ట్ ఇచ్చి మళ్లీ ఇచ్చిన షేర్లు వెనక్కి ఇవ్వాలని ఆమెపై కేసు వేశారు. తల్లిపై కేసులు వేసిన కొడుకుగా జగన్ రెడ్డి మిగిలిపోతారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న పుట్టబొమ్మ

అమరావతి : కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని టాలీవుడ్ స్టార్ నటి బుట్ట బొమ్మ పూజా హెగ్డే దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న నటికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతంపలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు నటిని శేషవస్త్రంతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు. స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు పూజా హెగ్డే తిరుపతి జిల్లాలోని ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం శ్రీ కాళహస్తికి వెళ్లిన నటి.. అక్కడ రాహుకేతు పూజలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. సినిమాల విషయానికి వస్తే.. పూజా ప్రస్తుతం దళపతి విజయ్‌తో జననాయగన్ సినిమాలో నటించడంతో పాటు సూర్య హీరోగా వస్తున్న రెట్రో చిత్రంలో కథానాయికగా నటిస్తుంది.

# ఏపీ సచివాలయంలో అగ్ని ప్రమాదం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున సెక్రటేరియట్‌లోని రెండో బ్లాక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బ్యాటరీలు ఉంటే ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది. గుర్తించిన ఎస్పీఎఫ్ సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రెండో బ్లాక్‌లోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హోం మంత్రి అనితల పేషీలు ఉన్నాయి. అయితే ఈ ఘటన ప్రమాద వశాత్తు జరిగిందా లేదా కుట్ర కోణం ఏమైనా ఉందా అనే కోణం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో స్లాట్ బుకింగ్‌కు కొత్త విధానం

## వినియోగదారులు క్యూ

అమరావతి : రిజిస్ట్రేషన్ వ్యవస్థను పరుగులు పెట్టించేందుకు ఏపీ ప్రభుత్వం ఓ సరికొత్త విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం కొత్త విధానంగా స్లాట్ బుకింగ్ వ్యవస్థను మంత్రి అనగాని సత్య ప్రసాద్ ప్రారంభించారు. మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని ప్రధాన సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానం ద్వారా ప్రజలు ఆన్‌లైన్‌లో స్లాట్‌ను బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో కార్యాలయానికి వెళ్లి తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఈ కొత్త విధానం వల్ల కార్యాలయాల్లో రద్దీ తగ్గడంతో పాటు, పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. మిగిలిన కార్యాలయాల్లో కూడా త్వరలో ఈ విధానాన్ని విస్తరించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. నిరు పేదలకు అండగా ఉంటూ..వారికి న్యాయం చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం పనిచేస్తోందని..ఈ మేరకే ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చినట్టు ఆయన తెలిపారు. ఇలాంటి కొత్త సంస్కరణలతో రాష్ట్రంలో అవినీతికి ఆస్కారం ఉండదని మంత్రి అనగాని స్పష్టం చేశారు. ఇక మీద రిజిస్ట్రేషన్‌ల కోసం రోజులు తరబడి వేచి చూసే అవసరం లేదన్నారు. అమ్మకదారులు, కొనుగోలుదారులు, సాక్షులు.. ఇలా ఎవరికీ ఇబ్బంది లేకుండా స్లాట్ బుకింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంటుందన్నారు. భూ వివాదాలు లేకుండా కొత్త సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు. అభివృద్ధి కోసమే నాలా చట్టాన్ని తీసేసి కొత్త విధానాన్ని తీసుకొచ్చామన్నారు. మంచి ఫలితాలు అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయ చర్యలు

నాగర్ కర్నూల్ : జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ వద్ద సొరంగంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు గురువారంతో పూర్తవడంతో శుక్రవారం నుంచి మట్టి తొలగింపు పనులను ముమ్మరం చేశారు. సొరంగం నుంచి ఉబికి వస్తున్న ఊట నీటిని తోడిపోస్తూ స్టీల్, వ్యర్థాలను బయటకు తరలిస్తున్నారు. శుక్రవారం టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్ష నిర్వహించారు. సహాయక బృందాలు తమకు కేటాయించిన పనిని పూర్తి స్థాయిలో చేపడుతూ వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. టన్నెల్ లోపల అత్యధికంగా పేరుకుపోయిన స్టీలును లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల 24 గంటల పాటు 5 ఎస్కావేటర్లు స్టీలు భాగాలను, ప్రమాద ప్రదేశంలో భారీగా ఉన్న రాళ్లను లోకో ట్రైన్ ప్లాట్ ఫామ్ పైకి తరలిస్తూ, మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. 100 మీటర్ల వరకు పునరుద్ధరించిన కన్వేయర్ బెల్టు ద్వారా మట్టి , బురదను బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. . టన్నెల్ లోపల ఉన్న ఊట నీటిని నిరంతరం బయటకు పంపింగ్ చేస్తున్నట్లు తెలియ జేశారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులను కల్పిస్తూ, ఆహారం, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు. సమీక్షలో ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, నీటిపారుదల శాఖ డీఈ శ్రీనివాసులు, జీఎస్ఐ అధికారులు రాజ్ కుమార్, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవుడు భూములు దోచుకుంటే శిక్ష తప్పదు

## వక్ఫ్ బిల్లు ఆమోదంతో ఆస్తుల పరిరక్షణ, జవాబుదారీతనం : పవన్‌కళ్యాణ్



అమరావతి : తాను 2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమెంటరీ విజయం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ప్రతిపక్షాల ఆరోపణలనూ ఖండించారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. "బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరిపాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది" అని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తు లు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తు ల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణలో లోపాలను, దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ సవరణ బిల్లును తెచ్చినట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని, వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లింలకు మాత్రమే చెందుతాయని స్పష్టంచేశారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా 284 సంస్థలు తమ అభిప్రాయాలను తెలిపాయని, కోటి మందికి పైగా ప్రజలు వినతిపత్రాలు అందించారని వెల్లడించారు. అందరితో సంప్రదింపులు జరిపిన తర్వాతే మైనారిటీ వ్యవహారాల శాఖ ఈ సవరణ బిల్లును రూపొందించిందని రిజిజు స్పష్టం చేశారు. సభ్యులందరూ బిల్లుకు మద్దతు తెలుపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టి, మతపరమైన ఏకీకరణ కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అబద్ధాల ఆధారం గా సవరణ బిల్లును రూపొందించారని, ఆరు నెలలుగా బీజేపీ వక్ఫ్ బిల్లుపై దుష్ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో.. ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ఆందోళనను పరిష్కరించారని, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. బాధ్యతాయుతమైన, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం ఇలా పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టడంలో.. మార్గనిర్దేశం చేయడంలో నాయకత్వం వహించినందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షా.. రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కొత్త చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని.. ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని, న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను ప్రదర్శించడం గొప్ప విషయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సుదీర్ఘ చర్చ అనంతరం గురువారం అర్ధరాత్రి దాటాక సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లును బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో 288-232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది.

# నామినేటెడ్ పదవుల పంపకం

## మరో 38 మార్కెట్కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

అమరావతి : ఏపీలో నామినేటెడ్ పదవుల కేటాయింపు కొనసాగుతోంది. అందులో భాగంగా మరో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల పేర్లను ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఈ ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో 31 టీడీపీ, 6 జనసేన, 1 బీజేపీ నేతలకు కేటాయించింది. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకోసం కసరత్తు జరుగుతోందని పేర్కొంది. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో కూటమి నేతలకు ప్రాధాన్యం ఇస్తోంది. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీ-డీపీ కలిసి పోటీ చేశాయి. ఈ నేపథ్యంలో సీట్ల సర్దుబాటులో భాగంగా పలువురు సీనియర్లు ఎన్నిక వేళ.. సీట్లు వదులు కోవాల్సి వచ్చింది. అధికారంలోకి వచ్చిన అనంతరం నామినేటెడ్ పోస్టులు కట్టబెడతామంటూ వారికి హామీ సైతం ఇచ్చారు. ఇక సదరు ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు మొత్తం 175కి 164 స్థానాలకు గెలుచుకున్నాయి. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి చంద్రబాబు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పలువురు సీనియర్ నేతలకు ఇప్పటికే విడతల వారిగా కీలక పోస్టులు కేటాయించింది. ఈ కేటాయింపుల్లో సైతం మిత్ర ధర్మం పాటిస్తూ చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో ఏఎంసీ ఛైర్మన్ల పేర్లను ప్రకటించారు. మిగతా వారి పేర్లను సైతం మరికొద్ది రోజుల్లో ప్రకటించనున్నట్లు- ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

# హైకోర్టులో కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి చుక్కెదురు


అమరావతి : ఏపీ హైకోర్టులో మద్యం కుంభకోణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి చుక్కెదురైంది. మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా తమ ముందు హాజరుకావాలని కసిరెడ్డికి సీఐడీ నోటీసులు (సీఆర్పీసీ సెక్షన్ 160) ఇచ్చింది. అయితే సీఐడీ నోటీసులను కొట్టివేయాలని కోరుతూ కసిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. సీఐడీ ఇచ్చిన నోటీసులపై జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తదుపరి నోటీసు జారీ చేసి విచారణకు పిలిచే ముందు సహేతుకమైన సమయం ఇవ్వాలని సీఐడీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై నిన్న గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. అయితే మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. మద్యం కుంభకోణం కేసులో గత ఏడాది సెప్టెంబర్ 23న సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మార్చి 24న హైకోర్టులో వాదనలు జరిగాయి. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించగా.. సీఐడీ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీ నారాయణ వాదనలు వినిపించారు. ఈ కేసులో మిథున్‌రెడ్డిని నిందితుడిగా చేర్చలేదని, రికార్డులను పరిశీలిస్తే ఈ దశలో ఆయనపై ఎలాంటి నేరారోపణలూ లేవని, విచారణకు హాజరుకావాలని ఆదేశించలేదని సీఐడీ తరపు న్యాయవాది తెలిపారు. దర్యాప్తు ప్రాథమిక దశలో ఉన్నందున అరెస్ట్ చేస్తారనే ఆందోళన అవసరం లేదన్నారు. ఈ క్రమంలో ఈ బెయిల్ పిటిషన్‌కు విచారణార్హత లేదని సిద్ధార్థ లూథ్రా వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పు ఏప్రిల్ 3కు వాయిదా వేయగా.. నిన్న మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.

# ఫార్మాసిస్ట్ ఆత్మహత్య బాధాకరం : పవన్‌కళ్యాణ్

అమరావతి : ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆత్మహత్యకు కారకుడిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని.. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్‌గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్‌లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియచేశారన్నారు. కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీసు శాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టడంతో పాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారని తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయడాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలని సూచించారు. రాజమండ్రి ఘటన నేపథ్యంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి హోంశాఖ మంత్రి అనిత, డీజీపీకి తెలియజేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎం దీపక్ వేధింపులతో అధిక మోతాదులో మత్తుమందు తీసుకుని ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ నాగాంజలి చికిత్స పొందుతూ మృతిచెందింది. 12 రోజుల పాటు వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడిన ఆమె.. చివరకు ఓడిపోయింది. దీంతో నాగాంజలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం ఆమె స్వగ్రామం ఏలూరు జిల్లా జీలుగుమిల్లీ మండలం రౌతుగూడెం స్వగృహానికి నాగాంజలి పార్థివదేహం చేరుకుంది. అంబులెన్స్ లో మృతదేహాన్ని స్వగృహానికి చేర్చారు అధికారులు. అంజలి నివాస వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జీలుగుమిల్లీ పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు.

## శాంతిభద్రత పరిరక్షణలో రేవంత్ ప్రభుత్వం విఫలం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్ : శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత వారం రోజుల్లోనే నలుగురు మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. మేడ్చల్ ఎంఎంటీఎస్ మహిళా బోగిలో ఉన్నప్పటికీ మహిళపై అత్యాచారం జరిగింది. సంగారెడ్డి కందిలో భర్తను కట్టేసి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ గుడి దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. మార్చి 31న జర్మనీ మహిళపై పహాడీ షరీఫ్‌లో అత్యాచారం జరిగింది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే హోం మంత్రిగా ఉన్నా ఇన్ని అత్యాచారాలు జరగడం ఏందీ? ఘోరమైన ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి వాటిపై కనీసం సమీక్షలు ఎందుకు పెట్టలేదు? రాష్ట్రంలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతుంటే, క్రైమ్ రేట్ పెరుగుతుంటే పోలీసులు మాత్రం తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం) చుట్టూ తిరుగుతున్నరు. బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా సైనికులపై అక్రమ కేసులు పెట్టే పనిలో బిజీగా ఉన్నారు. నిన్న ఒక్కరోజే బీఆర్ఎస్ సోషల్ మీడియాపైన తెలంగాణ పోలీసులు 16 కేసులు నమోదు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.




# మాలీవుడ్‌లో పోటాపోటీ

## 10 మమ్మట్టి మూవీకి పోటీగా బాసిల్ మూవీ

ఏప్రిల్ 10న తెలుగులోనే కాదు మాలీవుడ్‌లో కూడా భారీ పోటీ నెలకొబోతుంది. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టితో తలపడబోతున్నాడు వర్సటైల్ యాక్టర్ బాసిల్ జోసెఫ్. డొమినిక్ ది లేడీ పర్స్ ఫ్లాప్ తర్వాత ఈ మలయాళ మెగాస్టార్ నుండి వస్తోన్న మూవీ 'భజూక. ఇటీవల విడుదల ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. గేమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న భజూక ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. చివరకు ఏప్రిల్ 10న థియేటర్లలోకి తీసుకు వస్తున్నట్లు ప్రకటించారు. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టితో ఢీ అంటే ఢీ అంటున్నాడు ఈ యంగ్ హీరో కమ్ డైరెక్టర్ బాసిల్ జోసెఫ్. సూక్ష్మదర్శినీ, పొన్మన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామన్స్ చూపించిన బాసిల్ ఈసారి వెరైటీ- గెటప్‌లో కనిపించబోతున్న మూవీ మరణమాస్. రీసెంట్లీ- సినిమా -ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. కామెడీ కమ్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కబోతుంది మరణమాస్. ఈ సినిమాకు ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు మరో మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ బ్రదర్స్. ఇప్పుడు ఈ సినిమాను కూడా ఏప్రిల్ 10నే థియేటర్లలోకి తీసుకువస్తున్నారు. ఏప్రిల్ 14న కేరళ విషు ఫెస్టివల్‌ను టార్గెట్ చేస్తూ ఈ రెండు బొమ్మలు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఈ ఇద్దరికీ సినిమా హిట్టు కొట్టడం కీలకం కూడా. తొలుత.. మరణమాస్‌ను కేరళ కొత్త ఏడాదినే తీసుకురావాలని ఫస్ట్ అనుకున్నారు. కానీ లాంగ్ వీకెండ్ కూడా కలిసొచ్చే అంశం కావడంతో ఏప్రిల్ 10న రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారు. కానీ భజూకతో పోటీ-కి దిగడం ఇప్పుడు టూ ఫిల్మ్స్ పై ఎఫెక్ట్ చూపే అవకాశం కనిపిస్తోంది. మెగాస్టార్ వర్సెస్ యంగ్ హీరో పోటీలో ఎవరు విజేతలుగా నిలుస్తారో మరో వారం రోజుల్లో తెలుస్తుంది.



# మ్యాడ్ స్క్వేర్ ...లడ్డూపాత్రలో విష్ణు

గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి వినోదం పంచిన చిత్రం మ్యాడ్ స్క్వేర్. మ్యాడ్ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం కూడా ఘన విజయం సాధించింది. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో నాగవంశీ నిర్మాతగా చేసిన మ్యాడ్ 2 మూవీ మార్చి 28న విడుదల చేశారు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కించిన 75 కోట్లకు పైగా వసూళ్లు కలెక్ట్ చేసి 100 కోట్ల క్లబ్లో చేరే దిశగా అడుగులు వేస్తోంది.నార్నె నితిన్, సంతోష్ శోభన్, రామ్ నితిన్,విష్ణు లు కీలక పాత్రల్లో నటించిన మ్యాడ్ స్క్వేర్‌కి మంచి ఆదరణ లభిస్తుంది. అయితే మ్యాడ్ స్క్వేర్ చిత్రం లడ్డు గాడి పాత్ర చుట్టే తిరుగుతుంది. లడ్డు గాడి పాత్రలో విష్ణు అనే నటుడు నటించారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాల్లో లడ్డు పాత్ర బాగుంటుంది. లడ్డు పాత్రలో నటించిన విష్ణు అందరిని పడి పడి నవ్వేలా చేశారు. రెండు సినిమాల్లోనూ ఇతని పాత్ర బాగా వర్కౌట్ అయింది. అయితే ఇతను ఎప్పటు-÷-నంచో సినిమాల్లో ఉండగా, మ్యాడ్ చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షించాడు. విష్ణు కూడా విజయ్ దేవరకొండ, తరుణ్ భాస్కర్, రాహుల్ రామకృష్ణ బ్యాచ్. తరుణ్ భాస్కర్ డైరెక్ట్ చేసిన సైన్మా షార్ట్ ఫిలిం లో నటించి మెప్పించాడు. అంతేకాదండోయ్ విజయ్ దేవరకొండ చదివిన డిగ్రీ కాలేజీలో విజయ్ కి సబ్ జూనియర్ లడ్డు పాత్ర పోషించిన విష్ణు. విజయ్ దేవరకొండ ఆయన చేసిన టాక్సీవాలా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఈ విషయాన్ని చెప్పాడు. ఇతని పేరు విష్ణు.నా కాలేజీలో సబ్ జూనియర్. నేను డిగ్రీ ఫైనల్ ఇయర్ లో ఉన్నప్పుడు ఇతను డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. అయితే మేం కాలేజీ రోజుల్లో ఉన్న సమయంలో విష్ణు ఏం చేయాలి ఎలా చేయాలి అని ఎక్కువగా ఆలోచిస్తూ ఉండేవాడు. అప్పటికే మంచి ఫోటోగ్రాఫర్ అయిన విష్ణు.. అందరిని బాగా నవ్విస్తూ ఉండేవాడు. అలా నాకు మంచి ఫ్రెండ్ అయ్యాడు. నేను నేను యాక్టర్ అయ్యాక విష్ణు టాక్సీవాలా సినిమాలో ఒక రోల్ కి పర్ఫెక్ట్ సెట్ అవుతాడు అనిపించి అవకాశం ఇచ్చాము.. లైఫ్ లో బాగా సెటిల్ అవుతాడు అని విజయ్ దేవరకొండ అప్పుడే చెప్పుకొచ్చాడు. విజయ్ చెప్పినట్టే విష్ణు ఇప్పుడు అప్రతిహతంగా సినిమాల్లో దూసుకుపోతున్నాడు. విష్ణు తొలుత షార్ట్ ఫిలిమ్స్‌లో నటించగా, ఆ తర్వాత ట్యాక్సీవాలా సినిమాతో నటుడిగా వెండితెరకి పరిచయం అయ్యాడు. అనంతరం రామన్న యూత్, మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్, కీడా కోలా, హ్యాపీ ఎండింగ్, సరిపోదా శనివారం, డార్లింగ్, మా నాన్న సూపర్ హీరో.. ఇలా అనేక సినిమాల్లో కమెడియన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి ప్రేక్షకులని ఎంతగానో అలరించాడు. మ్యాడ్ సినిమాకి గాను లడ్డుకి ఫిలిం ఫేర్ అవార్డ్ కూడా దక్కింది. ఇతను నటు-డు మాత్రమే కాదు ఫోటోగ్రాఫర్ కూడా. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే విష్ణు తను తీసిన ఫోటోలు అప్పుడప్పుడు పోస్ట్ చేస్తూ ఉంటాడు. డిగ్రీ చదువుతున్నప్పటి నంచి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ తో ప్రయాణం మొదలుపెట్టి ఇప్పుడు కమెడీయన్‌గా అదరగొడుతున్నాడు..

# పెద్ది మూవీ నుంచి ఫస్ట్ లుక్

గేమ్ ఛేంజర్ వంటి డిజాస్టర్ మూవీ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పెద్ది. ఈ సినిమాకు 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం శ్రీరామినవమి కానుకగా స్పెషల్ అప్‌డేట్‌ను ఇవ్వబోతున్నట్లు- ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ షాట్(౹ ఎసష ఀూరుష)ను శ్రీరామి నవమి కానుకగా విడుదల చేయనున్నట్లు- ప్రకటించింది. ఈ విషయం తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు. బాలీవుడ్ నటు-డు 'మిర్జాపూర్' వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ ఇందులో విలన్ పాత్రలో నటిస్తున్నాడు.






# దర్శకుడు బుచ్చిబాబుకు హనుమాన్ చాలీసా బహుమతిగా అందించిన నటుడు చరణ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. ఉప్పెన చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సన దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ జెట్ స్పీడ్‌లో జరుగుతోంది. రామ్ చరణ్ కెరీర్ లో 16వ సినిమాగా వస్తోన్న ఈ సినిమాలు చరణ్ అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇటీవల చరణ్ బర్త్ డే నాడు రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ లుక్ కు విశేష స్పందన లభించింది. కాగా చరణ్ బర్త్ డే నాడు తన శ్రేయోభిలాషులకు ప్రత్యేక కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా చరణ్ నటిస్తున్న పెద్ది చిత్ర దర్శకుడు బుచ్చిబాబుకు చరణ్ దంపతులు 'హనుమాన్ చాలీసా పుస్తకాన్ని, హనుమంతుడి ప్రతిమను బహుమతిగా అందజేశారు. ప్రియమైన బుచ్చి బాబు 'నా మనసులో నీకెప్పుడూ ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. ఆ హనుమంతుడి ఆశీస్సులు నీపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నాను' అని రాసిన లెటర్ ను జత చేస్తూ, శ్రీరాముల వారి పాదుకలను దర్శకుడు బుచ్చిబాబుకు పంపారు చరణ్ దంపతులు. ఆ సంతోషకరమైన సందర్భాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ చరణ్ దంపతుల అద్భుతమైన బహుమతికి ధన్యవాదాలు. మీ ప్రేమ మరియు మద్దతుకు రుణపడి ఉన్నాను. హనుమంతుని ఆశీస్సులు మీతో ఉండాలని మరియు మీకు మరింత బలాన్ని మరియు శక్తిని ఇవ్వాలని కోరుకుంటు-న్నాను సార్. మీ విలువలు నిజంగా స్ఫూర్తిదాయకంగా ఉంటాయి మరియు ఎల్లప్పుడూ స్థిరంగా మరియు వినయంగా ఉండాలని మాకు గుర్తు చేస్తాయని ఎక్స్ వేదికగా ఫోటోలను షేర్ చేసాడు బుచ్చి.

# ఎంపురాన్ మూడో పార్ట్‌కు సిద్ధం

మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఎంపూరన్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు బద్దలు కొడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తోంది. ఓ వైపు ఈ సినిమాను పలు వివాదాలు చుట్టు-ముడుతుండగా.. మరోవైపు మూడో పార్టుకు సంబంధించిన ఆసక్తికర వార్త వైరల్ అవుతోంది. పృథ్విరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మోహన్ లాల్ లీడ్ రోల్‌లో నటించగా.. పృథ్విరాజ్ సుకుమారన్, మంజు వారియర్ కీలక పాత్రలు పోషించారు. అతి త్వరలోనే పృథ్విరాజ్ సుకుమారన్ థర్డ్ పార్ట్‌ను మొదలుపెట్టేందుకు రెడీ అవుతున్నాడని..ఓ వార్త రౌండప్ చేస్తోంది. కాగా ఈ సారి థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్‌లో మరో క్రేజీ యాక్టర్ ఉండబోతున్నాడట. ఇంతకీ ఆ యాక్టర్ ఎవరో కాదు మోహన్ లాల్ కుమారుడు ప్రణవ్ మోహన్‌లాల్. ఈ కథాంశం తీవ్రంగా ఉంటుందని, అబ్రహం ఖురేషి అలియాస్ స్టీఫెన్ నేడుంపల్లి అలియాస్ లూసిఫర్ 1982 లో ముంబైకి వచ్చి తన మాఫియా సామ్రాజ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న ప్రయాణాన్ని ట్రాక్ చేసే నేపథ్యంలో థర్డ్ పార్టు ఉండబోతుందంటూ కథనాలు తెరపైకి వస్తున్నాయి. దీనికి సంబంధించి రెండో పార్టు చివరలో లీడ్‌పై హింట్ కూడా ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ సారి ర3లో వివాదాలను నివారించడానికి మేకర్స్ స్క్రిప్ట్ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు- సమాచారం






# ఇక మహేష్ బాబు స్పెషల్ క్యారెక్టర్స్ మాత్రమే చేయనున్నారా.. !

సూపర్ స్టార్ మహేష్ బాబు గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. కృష్ణ తనయుడిగా ఇండస్ట్రీకి వచ్చిన మహేష్ బాబు ఆనతి కాలంలోనే స్టార్ హీరోగా ఎదిగాడు.ఇప్పుడు రాజమౌళితో చేస్తున్న మూవీతో గ్లోబల్ స్టార్‌గా గుర్తింపు తెచ్చుకోవడం ఖాయం. సూపర్ స్టార్ మహేశ్ బాబుతో దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం ఎస్ఎస్ఎంబీ29 ఇటీవల ఒడిశాలో చిత్రీకరణ జరుపుకుంది. ఈ మూవీ బడ్జెట్ దాదాపు రూ. 1000 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో సాగే కథ అని, ఇందులో మహేష్ బాబు ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నాడనే ప్రచారం జరుగుతుంది. చిత్రంలో మహేష్ బాబు పాత్ర రామాయణంలోని హనుమంతుడి నుండి స్ఫూర్తి పొందినట్లుగా ఉంటుందని అంటున్నారు. ఏదేమైన మహేష్ బాబు సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పుడు ఇండస్ట్రీలో చాలా కాంపిటీషన్ ఉంది కాబట్టి రానున్న రోజులలో మహేష్ బాబు తన పాత్రలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నారని అర్థం అవుతుంది. ఇక మీదట చేయబోయే సినిమాలతో మంచి విజయాలను సాధించి ఇండియాలో నెంబర్ వన్ పొజిషన్ కి చేరుకునే విధంగా మహేష్ బాబు ప్లాన్ చేసుకుంటున్నాడట. ఈ క్రమంలో ఇప్పటి వరకు ఆయన చేయనటువంటి కొన్ని స్పెషల్ క్యారెక్టర్స్ ను చేయాలని కోరుకుంటున్నారు మహేష్ బాబుతో సినిమా చేయాలని చాలా మంది దర్శకులు కోరుకుంటున్నారు. వారందరు కూడా మహేష్ బాబు పాత్ర విషయంలో కొంత దృష్టి పెట్టి సూపర్ స్టార్‌ని మెప్పిస్తే ఇక తిరుగుండదు. ఇప్పుడు స్టార్ హీరోలందరూ వాళ్ళని వాళ్ళు స్టార్లుగా ప్రూవ్ చేసుకోవాలని చాలా తాపత్రయపడుతున్నారు. మహేష్ బాబు సైతం వాళ్ళందరికి పోటీని ఇస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో మహేష్ బాబు తన పాత్రలపై ప్రత్యేక దృష్టి పెట్టబోతున్నట్టు అర్థమవుతుంది

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com